# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25, జూన్ 2023 | 16 పేజీలు


## మంత్రి గంగుల, ఎంపి సంజయ్ మధ్య చీకటి ఒప్పందాలు



కాంగ్రెస్ నాయకుడు రోహిత్ హౌజ్ అరెస్ట్

వివరాలు మొయిన్‌లో

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

16లో...

- సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు
- 1930 లేదా డయల్ 100లకు కాల్ చేయండి
- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త** : సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చు అని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు.
















# ముదిరాజులకు కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి





**- ఖనిలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం చేసిన ముదిరాజ్ మహాసభ**

**- రాజకీయాలకు అతీతంగా ముదిరాజ్ కులస్తులు ఐక్యం కావాలి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముదిరాజ్ కులస్తులను కించపరుస్తూ దుర్భాషలాడిన రాష్ట్ర ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ మహాసభ డిమాండ్ చేసింది. ఇటీవల హుజూరాబాద్ పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కుల అహంకారంతో మదమెక్కి యూట్యూబ్ కెమరామెన్‌పై దాడిని ఖండించిన ఖని ముదిరాజ్ కులస్తులను దూషించడాన్నివారు తీవ్రంగా పరిగణించారు. హుజూరాబాద్‌లో గత రెండు రోజుల క్రితం యూట్యూబ్ కెమరామెన్ బండి అజయ్ ముదిరాజ్‌పై దాడి చేసి, ముదిరాజ్‌కులాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాజ్ కులానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆయన అహంకారాన్ని నిరసిస్తూ గోదావరిఖని ముదిరాజ్‌కులస్తుల ఆధ్వర్యంలో శనివారం ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ దహనం చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ, తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ కుల అహంకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అండతో ముదిరాజ్ కులస్తులను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముదిరాజ్ కెమరామెన్ బండి అజయ్‌పై దాడి చేయడానికి, ముదిరాజ్ జాతిని అవమాన పరచడం పట్ల వెంటనే ముదిరాజ్ జాతికి క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముదిరాజ్ జాతి ముద్దుబిడ్డ ఈటెల రాజేందర్‌పై ప్రజాక్షేత్రంలో నిలబడే గెలిచే సత్తా లేక ముదిరాజ్ కులంపై కుల అహంకారంతో దాడి చేస్తే సహించేది లేదు బిడ్డా... నీ దొర అహంకారం ఆటలు సాగవని హెచ్చరించారు. 24గంటల్లో క్షమాపణ చెప్పకపోతే ఎక్కడా కూడా తిరగకుండా అడ్డుకుంటామని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన మాతో పెట్టుకుంటే ఉద్యమ ద్రోహికి బుద్ధి చెప్పకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు నాయిని మధునయ్య, సబ్బు మల్లయ్య, పిడుగుక్రిష్ణ, దబ్బెట శంకర్, తూడి రాజయ్య, బిక్షపతి, బర్ల మల్లయ్య, శీలం శ్రీను, స్వరాజ్, మహేందర్, నీరటి రమేష్, పిట్టల ఇస్తారి, ఓదెల రామస్వామి, గుర్రం సురేష్, కందుల సతీష్, పిట్టల సతీష్, పిట్టల మధు, భువనగిరి కుమార్ తదితరులున్నారు.

## దుకాణాదారులు రోడ్లపై వ్యాపార ప్రచార బోర్డులను తొలగించాలి

**- మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

**మెట్‌పల్లిఅర్బన్ - ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా దుకాణదారులు రోడ్లపై ప్రచార బోర్డులను పెట్టరాదని, అనుమతి లేకుండా రోడ్లపై పెట్టిన ప్రచార బోర్డులను దుకాణదారులు తొలగించాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పాతబస్టాండ్ నుండి వెంపేట క్రాసింగ్ వరకు ఫుట్‌పాత్‌లను అక్రమించుకుని పెట్టిన తోపుడు బండ్లు, షెడ్లను, రోడ్డుపై ఏర్పాటు చేసిన వ్యాపార ప్రచారబోర్డులను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. షాపు యాజమానులు షాపు ముందర, ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లను, అరటి పండ్ల బండ్లను, కొబ్బరికాయలు దుకాణాలకు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి కిరాయిలు వసూలు చేస్తున్నట్లు మున్సిపల్ దృష్టికి వచ్చిందని అలాంటి దుకాణ యాజమానులకు భారీ జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ముజిబ్, విష్ణు, కృష్ణ, లింబయ్య, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎంపీ పొన్నం**



**మానకొండూర్, ప్రభాతరవార్త :** మండలంలోని గంగిపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సొసైటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, శనివారం తెలిపారు. ఆదివారం మండలంలోని గంగిపల్లి గ్రామంలో అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మలుగు ఎమ్మెల్యే సీతక్క, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రానున్నారని తెలిపారు. మండలంలోని కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలి

**- మండల కేంద్రంలో దిష్టి బొమ్మ దగ్దం చేసి నిరసన**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ముదిరాజ్‌లను, ముదిరాజ్ జాతిని పురుష పదజాలంతో, అధికార అహంకార ధోరణితో, అసభ్య పదజాలంతో తిట్టిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పెసరి రాజేశం ఆధ్వర్యంలో శనివారం రోజున దగ్ధం చేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ బండి అజయ్ అను ముదిరాజ్ కులస్థుడిని పాడి కౌశిక్‌రెడ్డి జాతి పేరుతో, పురుష పదజాలంతో తిట్టిన అసభ్య పదజాలాన్ని, మాటలను వెంటనే వెనక్కు తీసుకొని ముదిరాజ్‌లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కూనచ్చుల మహేందర్, మహాసభ గౌరవ అధ్యక్షులు కాశబోయిన నర్సయ్య, యూత్ అధ్యక్షులు జక్కుల బాబు, సర్పంచ్‌లు జక్కుల రవి, సన్నీల్ల వెంకటేశం, ఎంపిటీసీ తిరుపతి, ఆలయ చైర్మన్ గందె సంపత్, సొసైటీ అధ్యక్షులు సంజీవ్, సంతోష్, తిరుపతి, చిరంజీవి, మహాసభ ఉపాధ్యక్షులు సదానందం, ఉపసర్పంచ్ తోట సతీష్, పొగాకుల రమేష్ పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలి

**- గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**- ఆన్లైన్ క్విజ్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కార్యకర్తలు సైనికుల వలే పనిచేస్తూ గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్,జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి పిలుపునిచ్చారు.రాజీవ్‌గాంధీ ఆన్లైన్ కాంపిటీషన్ క్విజ్‌ను యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజయలక్ష్మి కోరారు.శనివారం రాజన్న,సిరిసిల్ల జిల్లా,జగిత్యాల జిల్లాల మహిళా కాంగ్రెస్ నేతల రివ్యూ మీటింగ్‌కు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ముఖ్య అతిథిగా రాగా విజయలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ క్విజ్ పోటీల్లో ఎక్కువమంది పాల్గొనేట్లు చూడాలని కోరారు.జిల్లా కమిటీ సభ్యులు,మండల కమిటీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టణ కమిటీ సభ్యులతో మాట్లాడి ప్రతి ఒక్కరూ కమిటీలు మొత్తం పూర్తి చేయాలని ఎన్నికల సమయం కాబట్టి ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌పార్టీనీ బలోపేతం చేయడానికి కంకణ బద్దులై ప్రతి ఒక్కరు పాటుపడాలని అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు.రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్లో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు గల యువతి యువకులతో రిజిస్ట్రేషన్ చేయించి క్విజ్ పోటీల్లో పాల్గొనేటట్లు తెలంగాణరాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇచ్చిన కోడ్ నంబర్ 2555 లో రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటేషన్‌లో ఎక్కువమంది పాల్గొనేటట్లు మహిళా కాంగ్రెస్‌కు పెద్దపేరు వచ్చేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని విజయలక్ష్మి సూచించారు.పురుషులతో సమానంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఎక్కడ ఏ సంఘటన జరిగినా మహిళా కాంగ్రెస్ స్పందించడం జరుగుతుందని తెలిపారు.హెల్ప్‌లైన్ నెంబర్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ కో ఆర్డినేటర్ నీలం పద్మ,రాజన్న సిరిసిల్ల ఇంచార్జీ చర్ల పద్మసేటు,ప్రధాన కార్యదర్శి సత్యలక్ష్మి,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి


**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిలో అదే గ్రామానికి చెందిన నాగిల్ల స్వామి గేదే శనివారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి..... గేదె ఒకటవ వార్డు లో మేత కోసం తిరుగుతూ విద్యుత్ స్తంభం వద్దకు వెళ్ళగా విద్యుత్ ప్రసారం జరగడంతో మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. పాడితో కుటుంబాన్ని పోషించుకుంటున్న నిరుపేదను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ఎంపిటిసి రాధరపు రాంచందర్, సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్ లు కోరారు.

## అన్ని సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, ప్రభాతవార్త**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రస్తుతం నిర్వహించలేని పరిస్థితుల్లో యాజమాన్యం టిబిజికెఎస్‌తోపాటు చట్టబద్ధమైన ఐదు జాతీయ సంఘాలతో 1998వ సంవత్సరం లోపు ఉన్న నెగోషియేషన్ ప్రకారం సమావేశాలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్‌చేశారు. హైదరాబాద్‌లోని ఐఎన్‌టియుసి భవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులు, డిపార్ట్‌మెంట్‌లు, జిఎం, కార్పొరేట్ కమిటీ స్థాయిల్లో జరిగే చర్చలకు అన్ని కార్మిక సంఘాలప్రతినిధులను ఆహ్వానించి, ఫలప్రదమైన సూచనలు, సలహాలను స్వీకరించి కంపెనీ మనుగడ, పురుఒభివృద్ధికై, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు, మెరుగైన పారిశ్రామిక సంబంధాలను మరింత మెరుగు పరుచుకోవాలని అన్నారు. అనంతరం ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డిని ఆత్మీయంగా సన్మానించి, రామగుండంలో జరిగే ఐఎన్‌టియుసి జాతీయ మహాసభలకు ఆహ్వానించారు. ఈసమావేశంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐఎన్‌టియుసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధి డాక్టర్ రామానందం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధి డాక్టర్ రామానందం శనివారం సందర్శించారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ నిర్మాణ సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిని కలిశారు. అందులో భాగంగా శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధి డాక్టర్ రామానందం శ్రీ లక్ష్మి చెన్నకేశవ దేవస్థానం పరిశీలనకై వచ్చి పరిశీలన చేసి దేవస్థాన స్థితిగతులపై అధ్యయనం చేసి నిర్మాణం సమయంలో నూతన ఆలయ పునరుద్ధరణ కమిటి సభ్యులైనటువంటి ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, మాగంటి భాస్కర్లతో వివరాలు స్వీకరించారు. వారిని ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించి ఆలయ పటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నరేంద్ర శర్మలు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని రూప్ నారాయణ పేట గ్రామంలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అంకం రమేష్ వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు.అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కిరణ్ మాట్లాడుతూ.... రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభం ఉంటుందని, ఆయిల్ ఫామ్ మొక్కలు పెట్టడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని రైతులకు సూచించారు. ఎంపిటిసి జీల తిరుపతి, ఏఈవో కిరణ్, వదల ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అరవింద్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఐఎంఏ అధ్యక్షులు అంకం సుధాకర్**

**జమ్మికుంట, ప్రభాత వార్త** జమ్మికుంట మెడికల్ అసోసియేషన్ జమ్మికుంట, హుజురాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 25న ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు అంకం సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... పల్లెకు పోదాం ఛలో ఛలో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 25న ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్య నిపుణులు, శ్వాసకోశ వైద్యులు, చర్మ వ్యాధీ నిపుణులు, జనరల్ సర్జరీ, జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, చెవి, ముక్కు, గొంతు విభాగం డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు అంకం సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల సురేష్, కోశాధికారి విద్యాసాగర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సమాజ సేవలు అభినందనీయం

## -- డాన్ టు డాస్క్ కార్యక్రమం ద్వారా పలువురికి చేయూత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

సమాజ సేవలో ప్రతినిత్యం ముందుండి సేవలు అందించడంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయం. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ముందుంజలో ఉంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణంలోని వాసవి మాత ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు శనివారం డాన్ టు టాస్క్ కార్యక్రమంలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని ఒక గ్రామానికి చెందిన కౌలు రైతుకు నాలుగు ఎకరాలకు సరిపడా పత్తి మందులను అందించి వారిని సన్మానించారు. అలాగే రక్షక మిత్ర కార్యక్రమంలో భాగంగా దేశానికి సేవ చేస్తున్న ఒక సైనికుడికి జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్ కు వాసవి క్లబ్ తరపున ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ప్రజాహితం కార్యక్రమంలో భాగంగా



స్థానిక వాసవి కన్యకా పరేశ్వరి మాత ఆలయంలో దాతలు బచ్చు వీర లింగం అండ్ బ్రదర్స్, పబ్బతి రాజగోపాల్ అండ్ బ్రదర్స్ సహకారంతో రెండు సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పన్నులకు వితరణ కార్యక్రమంలో భాగంగా 10 మంది నిరుపేద మహిళలకు, పురుషులకు బట్టలను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్యవైశ్య నేస్తం కార్యక్రమంలో భాగంగా ఒక నిరుపేద వైశ్య కుటుంబానికి ఒక నెలకు సరిపడా 25 కేజీల బియ్యం కిరాణం సామాను అందించారు. అనంతరం వాసవి క్లబ్ జమ్మికుంట మండల అధ్యక్షులు రావికంటి నీలకంఠం మాట్లాడుతూ... వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ద్వారా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందులో భాగంగానే శనివారం ఎంపిక చేసిన కొన్ని కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరికొంత మంది వీధి వ్యాపారులకు గొడుగులు అందించామని, ప్రజా సేవలో అందించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క వాసవియన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లపుశెట్టి శ్రీనివాస్ గుప్తా, చకిలం రాజేశ్వర్ రావు, రీజనల్ చైర్మన్ రాజా భాస్కర్, జోనల్ చైర్మన్ గంప సురేందర్, జిల్లా ప్రతినిధులు గందె ప్రవీణ్, వ్యాంసాని రమేష్, అధ్యక్షులు రావికంటి నీలకంఠం, కార్యదర్శి అయితు రమేష్, ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ మేళాను జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. సుమారు 250 ఉద్యోగ అవకాశాలుకల్పించే విధంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి చక్కని స్పందన వచ్చింది. ఈ ప్రక్రియలో ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2019 నుంచి 2023 వరకు బిటెక్, ఎంబిఎ పాసైన విద్యార్థులు సుమారు 350 మంది పాల్గొన్నారు. ఉద్యోగ మేళాలో 25కు పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని వివిధ రకాల, కంప్యూటర్ కోడింగ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఆప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, మౌలిక పరీక్ష హెచ్ఆర్ ఇంటర్వ్యూ దద్వారా



ఉద్యోగ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులు వెంతనే తమ కంపెనీలో ఉద్యోగంలో చేరవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్లేస్మెంట్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు, తమ కళాశాలలో చదువుతున్న ప్రతీ ఒక్క విద్యార్థి ఉద్యోగం పొందే విధంగా విద్యార్థులను ఇండస్ట్రియల్ విజిట్స్, వర్క్‌షాప్స్, సెమినార్స్, ఫీల్డ్‌ట్రిప్‌తోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ పెంపొందించే విధంగా కార్య క్రమాల కార్యచరణ చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలుకల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఎవో సురేష్, హెచ్ఆర్ రిక్రూ ట్మెంట్ కో ఆర్డినేటర్ చందర్, నరేందర్, విభాగాధిపతులు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, డాక్టర్ కౌశల్య, స్వాతి, ప్రభాకర్, ఆంజనేయులు, మెనేజ్మెంట్ రిప్రజంటేటీవ్ రాజిరెడ్డి, డాక్టర్ శ్రీధర్, రాంమోహన్ రెడ్డి, చొప్పరి వంశీ, వంశీక్రిష్ణ తదితరులున్నారు.

# క్లాత్ బ్యాగుల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని పెంచికల్‌పేట గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా క్లాత్ సంచులను శనివారం పంపిణీ చేశారు. సింగరేణి యాజమాన్యం పరిసర ప్రభావిత గ్రామాల ప్రజల అభ్యున్నతి కోసం ఎప్పుడూ తోడ్పడుతుందని, పర్యావరణ హితమైన బట్ట సంచులనే వాడాలని స్వచ్ఛతా పక్వాడా కన్వీనర్, డిజిఎం ఐఇ బిటి.మురళీ క్రిష్ణ అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పెంచికల్‌పేట సర్పంచ్ వెంకటేష్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అఫిషియేటింగ్ సీనియర్ సెక్యూరిటీ అధికారి వెంకట మోహన్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, పెంచికల్‌పేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ సిఎంఆర్‌ఎఫ్‌కు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కనవేన రాజయ్యకు 12వేల రూపాయల, గుమ్మడి మమతకు 12వేల రూపాయల, కూరాకుల లక్ష్మికి 10వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి శనివారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఒడ్డి తిరుమల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బర్ల కుమార్, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, కూరాకుల సంపత్, కనవేన పోచాలు, ఆరె సంజీవ్, కురాకుల శంకర్ తదితరులున్నారు.



# జూన్ 26న లీగల్ లిటరసీ క్యాంప్ నిర్వహణ

## - ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జూన్ 26న నిర్వహించే లీగల్ లిటరసీ క్యాంప్‌ను మదర్ థెరిసా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మదర్ థెరిసా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఈ నెల 26న సాయంత్రం 5.15గంటలకు లీగల్ లిటరసీ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందులో విద్యార్థులు నాల్సా ద్వారా డ్రగ్స్ నిర్మూలన, బాధితులకు అందించే లీగల్ సేవలు, డ్రగ్స్ నిర్మూలనకు చేపట్టే చర్యలపై, లీగల్ సర్వీసెస్ సేవలపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటిసి బొద్దుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బండారి కుంటకు చెందిన మేకల రాములు అయిలమ్మల కూతురు రజిత వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే ఆయన స్పందించారు. కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా ఆర్థిక సహాయంతోపాటు చీరను శనివారం అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి సహాయం అందించినందుకు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, ప్రధానకార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, జిల్లా నాయకులు తదితరులున్నారు.

# కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పకుంటే ఎక్కడికక్కడే అడ్డగిస్తాం

## -- మల్యాల ఠాణాలో ఎమ్మెల్సీ పై ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకుంటే కౌశిక్ రెడ్డి ఎక్కడికి వెళ్ళినా అక్కడ అడ్డగిస్తామని మల్యాల మండలం ముదిరాజ్ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు శనివారం రోజు మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.... ముదిరాజ్ లను కించపరిచిన కౌశిక్ రెడ్డికి పదవిలో కొనసాగే హక్కు లేదని, వెంటనే రాజీనామా చేయాలని, పార్టీ అధిష్టానం సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వద్ద నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కోయిల శ్రీనివాస్, నాయకులు కొంక ముత్యం, గంగాధర రాజేశం, పిట్టల సత్యం, రవీందర్, గణేష్, గంగాధర్, నీలం రవి, కోయిల మల్లేశం, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే మోదీ లక్ష్యం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

దేశంలో అవినీతి రహిత పాలన అందించాలనేది మోదీజీది ప్రత్యేక లక్ష్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కార్యకర్తలతో సమావేశమై ప్రధాని మోదీ ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ అధికారం చేపట్టిన 9ఏళ్లలో అవినీతి రహిత పాలనతో ముందుకు సాగుతున్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బీఆర్ఎస్ నిరంకుశ పాలనకి చరమగీతం పాడాలని, కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, ఎస్సీ మోరా ్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, బీజేపీ మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు



వెల్పుల నర్సయ , నాకులు సురేష్, నాగరాజు, వెంకట్‌రెడ్డి రాజు, రాజేందర్, దామోదర్, తిరుమల్, గణేష్,మనోజ్, నరేందర్, ప్రతాప్, రాహుల్, రవి, నరేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించిన రాష్ట్ర ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహా రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో 2017 అక్టోబర్ 5న జరిగిన గత ఎన్నికలు రెండు సంవత్సరాల కాలపరిమితికే ముగించినా కూడా అనేక కారణాల రిత్యా వాయిదా వేస్తూ వస్తున్న సింగరేణి ఎన్నికలు ఎట్టకేళకు తుగి దశకు చేరుకున్న నేపథ్యంలో కూడా సింగరేణి ఎన్నికలలో ఓడిపోతే దాని ప్రభావం కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలందరి ఓటమికి కారణమవుతుందని, తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దీని ప్రభావం ఉంటుందని భావించిన రాష్ట్రప్రభుత్వం సింగరేణి ఎన్నికలకు సిబ్బందిని ఇవ్వలేమని కలెక్టర్లతో లెటర్స్ రాయించి, కోర్టులలో ఆశ్రయించి ఎన్నికలను వాయిదా వేయించిన పరిస్థితి ఉన్నదని అన్నారు. సింగరేణి ఎన్నికలంట రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆందోళన ఉన్నదో అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీతిని, యాజమాన్యం దుర్నీతిని ఆయన తీవ్రంగా దుయ్య బట్టారు. ఎన్నికలు పెట్టించకపోయినా అన్ని యూనియన్లను సమానంగాచూడాలని, డిప్యూటీ సిఎల్‌సి దగ్గర జరిగిన అగ్రిమెంట్లను కింది స్థాయి వరకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. లేని పక్షంలో అన్ని యూనియన్లు కలిసి జరుగబోయే అధికారిక, అనధికారిక, పిట్ డిపార్ట్‌మెంట్ లెవల్ కమిటీలలోస్తంభింపజేస్తామని హెచ్చరించారు.



## గోపరపల్లిలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ప్రారంభించిన తహశీల్దార్ కె. రమేష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని తహశీల్ధార్ కె. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ కె. రమేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ యువకుల కొరకు గ్రామ గ్రామాన క్రీడ మైదనాన్ని ఏర్పాటు చేశారని, చదువుకున్న విద్యార్థులు, యువకులు క్రీడలలో రాణించి వాళ్ళ ప్రతిభ కనపరచడానికి దోహదపడుతుందని శనివారం గోపరపల్లి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జీ. సత్తయ్య, సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఎంపివో వాజీద్, సూపరిండెంట్ శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకై బానిసై వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన నూనె సాయిలు (45) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం సాయిలు హమాలీ పని చేస్తు జీవనం సాగిస్తూ తాగుడుకు బానిసయ్యాడు. దీంతో సాయిలు భార్య ఇళ్లు వదిలిపోవడంతో సాయిలు ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం కాలనీ శివారులోని ఉరి వేసుకొని



ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతునికి భార్యతో పాటూ కొడుకు, కుమారుడున్నారు.

## అన్ని సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి

### - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రస్తుతం నిర్వహించలేని పరిస్థితుల్లో యాజమాన్యం టిబిజికెఎన్ తోపాటు చట్టబద్ధమైన ఐదు జాతీయ సంఘాలతో 1998వ సంవత్సరం లోపు ఉన్న నెగోషియేషన్ ప్రకారం సమావేశాలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్‌చేశారు. హైదరాబాద్‌లోని ఐఎన్‌టియుసి భవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులు, డిపార్ట్‌మెంట్‌లు, జిఎం, కార్పొరేట్ కమిటీ స్థాయిల్లో జరిగే చర్చలకు అన్ని కార్మిక సంఘాలప్రతినిధులను ఆహ్వానించి, ఫలప్రదమైన సూచనలు, సలహాలను స్వీకరించి కంపెనీ మనుగడ, పురుఒభివృద్ధికై, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు, మెరుగైన పారిశ్రామిక సంబంధాలను మరింత మెరుగు పరుచుకోవాలని అన్నారు. కేవలం ఒక ఐఎన్‌టియుసి మాత్రమే కార్మికుల పక్షాన పోరాడుతుందని, ఐఎన్‌టియుసికే పటిష్టమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. అనంతరం ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డిని ఆత్మీయంగా సన్మానించి, రామగుండంలో జరిగే ఐఎన్‌టియుసి జాతీయ మహాసభలకు ఆహ్వానించారు. ఈసమావేశంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐఎన్‌టియుసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని మృతి..

తిమ్మాపూర్:ప్రభాతవార్త

కడుపునొప్పి భరించలేక ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో జరిగింది.పోలంపల్లి గ్రామానిక్లిన చెందిన గొల్లైన సది వయస్సు 36 యితను గత ఆరు నెలల నుండి తీవ్రమైన కడుపునొప్పితో భాదపడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం ఆరున్నరగంటల ప్రాంతంలో ఇంటిలో ఎవరూ తేని సమయంలో పాలిస్టర్ చీరతో ఉరివేసుకొని చనిపోయినాడని మృతుని బార్య గొల్లైన సనీత ఫిర్యాదు మేరకు ఎల్ యం డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోరుట్ల వార్త

## కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం నూతన నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలనే సంకల్పంతో కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్ష, కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎగ్యారపు మురళి, మిర్జా ముఖ్రం, కోశాధికారిగా రాచకొండ పెద్దదేవన్న, సహాయ కార్యదర్శిగా పాతర్ల విజయ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ రఫీ, కమిటీ సభ్యులుగా షాహిద్ మహ్మద్‌షేక్, రాడం అశోక్, ఎండి.అబ్దుల్ అజీజ్, సయ్యద్ ఏక్బాల్‌లు నియమితులయ్యారు. ఈ సమావేశంలో నాయకులు ఇలియాస్ ఖాన్, సుతారి రాములు, మానుక ప్రవీణ్, మాసం నరేందర్, అందె రామయ్య, ఎన్నం రాధ, సాంబారి మహేష్, తాళ్లపల్లి గంగరాజం, రాజగణేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లోని శ్రీపెద్దమ్మ ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసరి నర్సయ్య, బండారి వెంకటి, దాసరి రాజశేఖర్, కలాల సాయిచంద్, సోరుపాక రమేష్, ఎర్ర రాజేందర్, దామోదర్, తిరుమల్,ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గూజె గంగనర్సయ్య (42) అనే వ్యక్తి గ్రామ శివారులోని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం గంగనర్సయ్య గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తున్నా ఆర్థికంగా నిలదిక్కుకోక పోగా తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు



బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటూ ఇద్దరు కుమారులున్నారు.

# నిరుపేద విద్యార్థులకు సదిశ ఫౌండేషన్ అపన్నహస్తం

## - 27 మందికి శ్రీచైతన్యలో ఉచిత విద్య

చొప్పదండి ప్రభాతవార్త:

నిరుపేద విద్యార్థులకు సదిశ ఫౌండేషన్ అపన్నహస్తం అందించి వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసింది. ఈ మేరకు గత కొద్ది కాలంగా సదిశ ఫౌండేషన్ విద్యారంగంలో సామాజిక సేవలను అందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంది. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీ పరీక్షలను నిర్వహించి అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 27 మందిని ఎంపిక చేసి కరీంనగర్ నగరంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చేర్పించారు. వారికి ఉచిత విద్యతో పాటు భోజన వసతి సౌకర్యాన్ని కూడా సదిశ ఫౌండేషన్ వారు కల్పించారు. ఈ విద్యా సంవత్సరం కరీంనగర్‌లో 27 మంది విద్యార్థులను ఎంపిక చేసి శ్రీచైతన్యలో చేర్పించాలని సదిశ డైరెక్టర్లు ద్యావ నవీన్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లు తెలిపారు. ప్రతియేటా సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు విద్యా సేవలను అందించడంతో పలువురు వారిని అభినందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం కరీంనగర్ నుండి 27మంది,




వరంగల్ నుండి 7 గురు, ఖమ్మం 9మంది, సూర్యాపేట 9మంది, గుంటూరు 4 గురు, నాందేడ్ 5గురు, వివిధ జిల్లాల నుండి 51 మందిని ఎంపిక చేసి ఉచిత విద్యను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మెన్ రమేష్ రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ జగన్‌మోహన్ రెడ్డి, ఎజిఎం శ్రీనివాసన్, సదిశ డైరెక్టర్లు ద్యావ నవీన్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు. సదిశ వ్యవస్థాపకులు గోవర్ధన్ రెడ్డి సదిశ బృందాన్ని చైర్మెన్ రమేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

గంగాధర ప్రభాతవార్త:

నేటి సమాజంలో టెక్నాలజీ అభివృద్ధి దశలో ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్ అందుబాటులోకి వచ్చిందని అందుకుని విద్యార్థులంతా మొబైల్ ఫోన్ ఉపయోగించడంలో జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని గంగాధర ఎస్సై అభిలాష్ తెలిపారు. గంగాధర మండలంలోని నేలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థులకు స్త్రీలపై అఘాయిత్యాలు సైబర్‌క్రైమ్ లపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ లో గేమ్స్ ఆడటం, బెట్టింగ్ పెట్టడం బ్యాంకు ఖాతాలలో డబ్బులు పోతాయని తెలిపారు. ఫోన్‌కి ఎలాంటి ఓటిపిలు కాని ఏదైనా నెంబర్ అడిగినప్పుడు




ఎలాంటి సమాచారం ఇవ్వరాదనిఅన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదని అన్నారు. జరిమానాలతో పాటు జైలు శిక్ష ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంథనిలో ముదిరాజ్ కులస్థుల ధర్నా, రాస్తారోకో

మంథని - ప్రభాతవార్త

ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తిని అక్రమంగా నిర్బంధించి కొట్టడమే కాకుండా యావత్ ముదిరాజ్ కులాన్ని తీవ్ర అసభ్యపదజాలంతో దూషించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చర్యలను నిరసిస్తూ మంథనిలో శనివారం ముదిరాజ్ కులస్థులు ధర్నా, రాస్తారోకోచేసి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంథని పట్టణంలో ముదిరాజ్ కులస్థులు నిరసన ర్యాలీ నిర్వహించి పాడి కౌశిక్‌రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేన క్రాంతికుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్ కులస్థులకు బహిరంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్థులపైన తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ముదిరాజ్ కులస్థుల గురించి అగౌరవంగా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం వెంటనే భర్తరఫ్ చేసి బిఆర్ఎస్ పార్టీ నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంథని అంబేడ్కర్ చౌరస్తాలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ



కార్యక్రమంలో ముదిరాజ్ కుల నాయకులు పల్లి శేఖర్,అనవేన సదయ్య, ఊదరి శంకర్, తీగల సమ్మయ్య, వేల్పుల సరోజన, గుండా రాజు, నరెడ్ల కిరణ్, ఆకుల పోచం, సబ్బని సంతోష్, బయ్య రాజేశ్, వీరబోయిన రాజేందర్, బర్ల సది, శ్రీనుతో పాటు ముదిరాజ్ కుల యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుంది

## - యువతలో మేధోశక్తిని పెంపొందించటానికి ఆన్లైన్ క్విజ్

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస_నే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అదేవిధంగా యువతలో మేధోశక్తిని పెంపొందించటానికి రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంఛార్జీ తిప్పరపు సంపత్ తెలిపారు. శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. వచ్చేఎన్నికలను ఎదుర్కొనటానికి యూత్‌కాంగ్రెస్ నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నదని ఆయన అన్నారు. యువతలో మేధోశక్తిని పెంపొందించేదుకు రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్



నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీలను ఎన్నుకోవటానికి గాను పాత కమిటీలను అన్నింటిని రద్దు చేయటం జరిగిందన్నారు. యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూత్‌కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గ ఇంఛార్జీ బర్ల శ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, ఆర్ల నాగరాజు, కొప్పుల గణపతి, సునీల్‌గౌడ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, పెండ్యాల రాజు,ఉరుగొండ గణేష్,తేజ పటేల్, కెక్కర్ల సందీప్, గువ్వల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఎమ్మెల్యే సుంకె ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తిరుమల తిరుపతి దేవస్థానంలోని కలియుగ దైవ శ్రీ వెంకటేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. అలాగే ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వరున్ని దర్శించుకున్నారు.

# మంథనిలో కొనసాగుతున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మంథని - ప్రభాతవార్త



ఇంటింటికి బిజెపి కార్యక్రమం మంథనిలో శనివారం మూడోరోజు పట్టణంలోని శ్రీపాదకాలనీలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న చందుపట్ల సునీల్‌రెడ్డికి మద్దతుఇచ్చి ఆశీర్వదించాలని వారు కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో, మంథనిలో బిజెపి అనే నినాదంతో వారు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, కొండపాక సత్యప్రకాశ్, రావర్తి సంతోష్, ఆకుల అరుణ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భగవాన్ నామ పాదయాత్ర

తుర్కపల్లి, ప్రభాతవార్త :



శ్రీపాండురంగ ఆశ్రమంలో 92 ఆశాడి ఉత్సవాల సందర్భంగా శనివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల రామ్‌శెట్టిపల్లిలోని శ్రీబావానందమఠం నుండి శ్రీపాండురంగ ఆశ్రమం వరకు భగవాన్ నామ పాదయాత్రను దర్శనం శర్మ ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సుమారు 200 మంది భక్తులు హరే రామ నామ జపంతో కొండాపూర్, కాశిరెడ్డిపల్లి, దామరకుంట నుండి శ్రీపాండురంగ ఆశ్రమం వరకు భజన కార్యక్రమాలతో పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం ఆశాడి ఉత్సవాల్లో భాగంగా భగవాన్ నామ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుండి 30వ తేదీ వరకు శ్రీపాండురంగ ఆశ్రమంలో 92వ ఆశాడి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు, యాదాద్రి భువనగిరి జిల్లా, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగా ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ముదిరాజ్‌లపై కౌశిక్‌రెడ్డి అనుచిత వాఖ్యల పట్ల నిరసన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లపై చేసిన అనుచిత వాఖ్యల పట్ల శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కాలోజి టివి జర్నలిస్ట్ అజయ్ ముదిరాజ్‌ను పాడి కౌశిక్‌రెడ్డి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ అజయ్‌కుటుంబానికి అండగా యూవత్ ముదిరాజ్ జాతి అండగా ఉంటుందని తెలియజేస్తూ అసహ్య వాఖ్యలు చేస్తూ ముదిరాజ్‌లను కించపరచడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో మొదటి అనుచరుడు అయినటువంటి ముదిరాజ్ జాతికి చెందిన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ అమరత్వంతో పాటు ఎంతో మంది ముదిరాజ్‌లు తమ ఆత్మ బలిదానాలు చేసుకున్నారాన్నారు. అలాంటి ముదిరాజ్‌లను కించపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదని వెంటనే కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, పిట్టల వంశీ, గడ్డం మహేష్, బావులు, సబ్బని రవి, అక్షయ్, నరేష్, నేమూరి నరేంధర్, పిట్టల భూమేష్, పల్వాల ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష ఆర్థిక సాయం పథకం బిసిలోని అన్ని కులాలకు వర్తింపజేయాలి

**-తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుడి వినతి పత్రం అందజేత**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రభుత్వం అందించే లక్ష సాయాన్ని బిసిలోని అన్ని కులాలకు ఇవ్వాలని కోరుతూ కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డా.కుందారపు సాయికుమార్ మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ఎన్నికల కోసమే బిసి కులాలకు లక్ష సాయం ప్రకటించారాని ఆ సాయంలో కూడా షరతులు పెట్టి కొన్ని కులాలకే అంటూ జీవో విడుదల చేసి 80శాతం బిసిలకు తీవ్ర అన్యాయం చేశాడని దుయ్యబట్టారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే ప్రలోభాలకు తెరలేపి అత్యధిక ఓటర్లు గల బిసిలను వంచించడాని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు, యువత గమనిస్తున్నారాని సరైన సమయంలో బిఆర్ఎస్‌కు, సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం లక్ష సాయాన్ని బిసి కులాలన్నింటికి ఎలాంటి షరతులు లేకుండా అందజేయాలని డిమాండ్ చేశారు.



# వర్షాలు కురవాలని దేవతామూర్తులకు జలాభిషేకం



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని వెల్లల్ల గ్రామంలోని వివిధ గ్రామ దేవతామూర్తులకు గోదావరి జలాలతో అభిషేక ఉత్సవాలను శనివారం ఘనంగా గ్రామాభివృద్ది కమిటి నిర్వహించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు, పశువులు అభివృద్ధి చెందాలని, గ్రామస్తులు ఆయూరారోగ్యాలతో ఉండాలని గోదావరి జలాలతో గ్రామంలోని దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి నుండి తీసుకొచ్చిన జలాలతో డప్పు చప్పులతో రైతులు, మహిళలు, నాయకులు ఘనంగా ఊరేగింపుగా గ్రామాల్లోని వివిధ ఆలయాల్లోని దేవతామూర్తులకు జలాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలను జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ది కమిటి అధ్యక్షుడు తొగిటి అంజయ్య, నూతుల రాజరెడ్డి, మంచాల శివ, అల్లూరి అరుణ్, భూమేష్, శేఖర్, రాజేష్, నరేష్, ముంజయ్య, యుగేంధర్, గంగారాం, పురోహితులు నంబి కిషన్‌శర్మ, మనోహార్ శర్మ, గోపాల కృష్ణశర్మ, నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘానికి నిధుల మంజూరు

**-హార్షం వ్యక్తం చేసిన ఎస్సీ కులస్తులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య తెలిపారు.శనివారం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులకు ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు నిధుల నుంచి రూ.3 లక్షల ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల దేవయ్య మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో మునుపెన్నడు చూడని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. మంజూరైనా నిధులతో బ్యాలెన్స్‌గా ఉన్న వర్క్‌ను వెంటనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, మోహన్, తిరుపతి, సాగర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముత్యంపేట గ్రామంలో నేడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలు ఉన్నవారికి వైద్యులచే పరీక్షలు చేయించి మోతె బిందు(కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమున్నచో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు. అలాగే పెషెంట్ వెంట ఉన్న ఒక్కరికి పెషెంట్‌తో సహ భోజన వసతి, మరుసటి రోజు ఉచిత రవాణా సౌకర్యంతో ఇంటికి చేర్చనున్నట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ సేవలను పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మోడల్ స్కూల్‌లో జువాలజీ(పిజిటి)1, బోటనీ(పిజిటి)-1, కామర్స్(పిజిటి)-1, తెలుగు(పిజిటి)-1, తెలుగు(టిజిటి)-1, హింది(టిజిటి)-2 పోస్టులకు గంటల ప్రతిపాదికన బోధించుటకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎండి ఆలీమోద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈనెల 27లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కొత్త పాస్‌బుక్‌లు పొందిన వారు రైతుబంధు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాలకు చెందిన రైతులు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన వారు రైతుబంధు పథకం 2023 వానాకాలం సీజన్‌కు జూన్ 19వ తారీఖు లోపల పట్టాపాస్‌బుక్‌లు పొందిన రైతు సోదరులు వారి వారి మండలాల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లాగిన్‌లలో వచ్చి ఉన్నందున సంబంధిత రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి తమ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాపాస్‌బుక్ జిరాక్స్, రైతు బంధు దరఖాస్తు ఫారంతో సంప్రదించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి సునీత శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జూలై 3, 2023లోపు తమ దరఖాస్తులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. గతంలో రైతుబంధు పథకంలో అర్హులైన వారు తమ అకౌంట్ సమస్య ఉండి, కొత్త బ్యాంకు అకౌంటికి మార్చుకోదలుచుకుంటే వారి వివరాలను సంబంధిత అధికారి వద్ద నమోదు చేసుకోవాలని డివిజన్ పరిధిలోని రైతులకు ఏడిఎ సునీత తెలిపారు.

## పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కోనరావుపేట,ప్రభాతవార్త

ముదిరాజ్‌ల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, మాట్లాడారు. ముదిరాజ్‌ల మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి వెంటనే బేషరతగా క్షమపాన చేప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసభ్య పదాజాలాలతో ముదిరాజ్‌లను కించపరిచిన కౌశిక్‌రెడ్డిని రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరుగన్విమన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పాటుపడుతుంటే, కౌశిక్‌రెడ్డి మాత్రం ఇలాంటి వాఖ్యలు చేయడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నబోయిన సురేష్,బాబు, వెంకటేష్, అభిషేక్, సంజీవ్,వెంకటేష్, ప్రశాంత్,శ్రీకాంత్,అఖిల్‌లు ఉన్నారు.

## జోగాపూర్, రాంరావుపల్లెకు దళితబంధు మంజూరు చేయకపోవడం శోచనీయం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం జోగాపూర్, రామారావుపల్లె గ్రామాలకు దళితబంధు పథకాన్ని కేటాయించకపోవడం శోచనీయమని జోగాపూర్-రామారావుపల్లె ఎంపిటిసి మ్యాకల గణేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద ఉప ఎన్నికల్లో భాగంగా కేసీఆర్ ప్రకటించిన దళితబంధుకు జోగాపూర్, రామారావుపల్లి దళితులు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో ఒక్కో(కొన్ని గ్రామాల్లో రెండు) యూనిట్ చొప్పన మంజూరు చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు జోగాపూర్ రామారావుపల్లి గ్రామ దళితులకు ఎందుకు సహాయం చేయడం లేదన్నారు. అలాగే దళితులకు మూడెకరాల భూమి కూడా ఇస్తానని ఇవ్వలేదని డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణం జాడే లేదన్నారు. జోగాపూర్, రామారావుపల్లి గ్రామ దళితబిడ్డలందరి తరపున అర్హులైన దళిత సోదరులందరికీ వెంటనే మూడెకరాల భూమి డబుల్ బెడ్‌రూంలు దళితబంధు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబును ఎంపిటిసి గణేష్ డిమాండ్ చేశారు.

## ఈ నెల 28న రాజన్న హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో భద్రతా నడుమ చేపట్టనుండగా, ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు లెక్కింపులో పాల్గొంటారు.

## అక్రమ గోవధశాలలు, కళ్యాణి బిర్యాని సెంటర్‌లను తొలగించాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలో అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గోవధ శాలలు మరియు కళ్యాణి బిర్యాని సెంటర్‌లను వెంటనే వాటిని తొలగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేములవాడలో గోవధ శాలలు కళ్యాణి బిర్యాని సెంటర్లను నిర్వహించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడప కిషోర్‌రావు, నాగుల రాములుగౌడ్, శ్రీనివాస్, గోపాల్, బుర్ర తేజగౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలిగా కళ్యాణి

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలుగా బీంరాజు కళ్యాణి నియామకమయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు కళ్యాణికి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఏఐసిసి సెక్రటరీ, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, జడ్పీటీసీ నాగం కుమార్, పీసీసీ మహిళా కార్యదర్శి పాత సత్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎనినకల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

## రుద్రంగి విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు...

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి కేంద్రంలోని స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లోని 2018 సంవత్సరంలో ఎస్ఎస్‌సి పూర్తిచేసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సంగిపు గంగాధర్ కుమార్తె సంగిపు పవిత్ర ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా కరస్పాండ్ బాబు నంబయార్ ప్రిన్సిపాల్ లతిక ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాబు నంబియార్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఎంతో స్ఫూర్తితో అనేక రంగాలలో రాణించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పవిత్రను ఆదర్శంగా తీసుకోవాలని మునుముందు విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గల్ఫ్ వలసల గ్రామం రుద్రంగిలో ఆత్మీయ సమావేశం

### - పునరావాసం ప్రణాళిక కోసం గల్ఫ్ రిటనీల విజ్ఞప్తి

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామంలో అత్యధిక గల్ఫ్ వలసలు ఉన్న గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవి హాజరై మాట్లాడుతూ ఒకనాటి నక్సలైట్ ప్రభాఇత గాయాల గ్రామం, వలస వలపోతలను చవిచూసిన రుద్రంగిలోని గల్ఫ్ కుటుంబాలను గల్ఫ్ జేఏసీ బృందం కలుసుకొని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ సిరులు ఉన్నప్పటికీ గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన వారికి చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు కావల్సిన సాంకేతిక సహకారం, బ్యాంకుల లింకేజీ అవసరం ఉన్నదని, పునరావాస ప్రణాళిక కావాలని పలువురు గల్ఫ్ రిటనీలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లాల నర్సారెడ్డి, పీసరి కిషన్, అల్లూరి గంగారెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, రావనవేణి సందీప్, సుడిగెపు పర్శురాం, స్వర్గ్గం పరందాములు, మర్రిగడ్డ నరేష్, అల్లూరి తిరుపతిరెడ్డి, బలుగం శ్రీధర్, పల్లి చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**వేములవాడ, ప్రభాతవార్త :**



ముదిరాజ్ జాతిని దుర్భషలాడుతూ అసభ్య పదజాలంతో దూషించిన తీరుకు నిరసనగా శనివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 24 గంటల్లో ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర నలుమూలల నుండి నీ ఇంటికి తరలివచ్చి ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పిల్లి మధు, రేగుల మల్లికార్జున్, సంఘం సభ్యులు రేగుల రాజ్ కుమార్, చిక్కుడు మల్లేశం, కొలకాని దేవయ్య, ఏదుల అశోక్, కౌన్సిలర్ సంతోష్‌బాబు, గొట్టం దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడీ రెండవ కేంద్రంలో చిన్నారులకు శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు. గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జ్ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకునే విధంగా తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రీస్కూల్ ద్వారా ఆటపాటలతో సృజనాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులు, గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడీ మొదటి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, ఆరోగ్య సిబ్బంది వసంత, రమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ఔదార్యం...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



మంత్రి కేటిఆర్ మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సాదుల భాస్కర్‌కు రూ.1.25 లోల విలువైన ఎల్‌వోసిని మంత్రి కేటిఆర్ మంజూరు చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భాస్కర్‌కు శస్త్ర చికిత్స కోసం ఎల్‌వోసి మంజూరు కాగా మండల పరిషత్ భాస్కర్‌కు ఎంపిపి మానస చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. భాస్కర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసిని మంజూరు చేసిన మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచ్ బైరి శ్రీవాణి, ఎంపిటిసి సిలువేరి ప్రసన నర్సయ్య, ఉపసర్పంచ్ అలువాల సాయిరాం, మాజీ సర్పంచ్ అడ్డగట్ల భాస్కర్, బైరి రమేష తదితరులు పాల్గొన్నారు.

## గడప..గడపకు బిజెపి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ప్రధాని మోదీ 9 ఏళ్ల సుపరిపాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలపై గడపగడపకు తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ 9090902024కు మిస్డ్ కాల్ ఇప్పించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి బాబు, వేల్పుల మహేష్, గంగు సంపత్, మామిడి వేణు, బొడ్డు ప్రశాంత్, రుద్ర ప్రశాంత్, రంజిత్, మల్లేశం, కనకయ్య, వేల్పుల మహేష్, గంగు సంపత్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఓఎస్‌డి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులను శనివారం ఓఎస్‌డి మహేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు. రగుడు, వెంకటాపూర్ సెంట్రల్ లైటింగ్ పనులు, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు, ఉదర కాలువ పునః నిర్మాణ పనులు, శాంతినగర్, శ్రీనగర్ 60ఫీట్ల రోడ్లు పనులు, పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో గడువులో పూర్తి చేయాలని అన్నారు. అలసత్వం లేకుండా పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని అన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కొచ్చెరువులో ప్రస్తుతం ఉన్న నీటి మట్టాని వదర నీటిని మిడ్ మానేరులోకి మళ్లించే కాలువలను పరిశీలించాలని అన్నారు. ఈ పరిశీలినలో ఎస్ఈఎన్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు సత్య, దిగంబర్, మాధవి, సౌజన్య, మాధవి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామోహన్, ఈఈ సంపత్, డిఈ ప్రసాద్, ఏఈ వరుణ్, టివో వెంకటేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారాన్ని అడ్డు పెట్టుకొని కాలయాపన

- మచ్చలేని నాయకుడా రీకౌటింగ్‌కు ఒప్పుకో - కోర్టుకు పోయింది నీవు కాదా..?
- నీ ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నా-చర్చకు సిద్ధమేనా..? - డేటు-టైమింగ్-ప్లేస్ నీవే నిర్ణయించు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల రీకౌటింగ్‌ను ఆపేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడని మచ్చలేని నాయకుడిగా చెప్పుకునే కొప్పుల ఈశ్వర్ రీకౌంటింగ్‌కు ఒప్పుకోవాలని కాంగ్రెస్ పార్టీ ధర్మపురి అసెంబ్లీ అభ్యర్థి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఇటీవలే మంత్రి ఈశ్వర్ చేసిన ఆరోపణలపై అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. 2018 ఎన్నికల కౌటింగ్లో తనకు అన్యాయం జరిగిందని సక్రమంగా కౌంటింగ్ జరగలేదంటూ అప్పుడే అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. అయినా ఎన్నికల అధికారులు పట్టించుకోకుండా ఫలితాలను ప్రకటించారని అడ్లూరి పేర్కొన్నారు. తనకు న్యాయస్థానంపై అత్యంత విశ్వాసం ఉందని వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు కోర్టును ఆశ్రయించానని అన్నారు. నాలుగేండ్లకు పైగా గడిచిందని మరోనాలుగు నెలల్లో ఎన్నికలు రానున్నాయని పైలెట్ కార్లతో తిరగాలనే ఆశ లేదని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. కేసు విచారణలో ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన సిసిపుటేజిలు, వీడియో రికార్డింగ్‌లు కావాలంటూ హైకోర్టు ఆర్డర్ వేసిందన్నారు. కానీ అప్పటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారులు తాళాలు పోయాయంటూ జవాబిచ్చారన్నారు. కోర్టు అనుమతితో తాళులు పగులగొట్టి లోపలికి పోతే అక్కడి ట్రంకు పెట్టెలకు తాళాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రీకౌంటింగ్ జరగకూడదనే ఆలోచనతోనే కొప్పుల అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులతో ఇదంతా చేయిస్తున్నాడని అడ్లూరి ఆరోపించారు. కౌటింగ్‌లో జరిగిన అక్రమాలపై తాను ముందే అభ్యంతరాలను వ్యక్తం చేశానని నాలుగు ఈవిఎంలు పనిచేయడం లేదని వాటి వివి ప్యాట్లు లెక్కించడానికి అండర్ టేకింగ్ ఇస్తే మొత్తం ప్రక్రియకు అనుమతి ఇచ్చినట్లు కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం సరికాదన్నారు. సిఎం, మంత్రి హరీష్‌రావులపై కేసు వేసుకోవాలని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ విసిరిన ఛాలెంజ్‌కు తాను సిద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘన భట్ల దినేష్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములుగౌడ్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబాష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆశీర్వదించండి

- కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గ నుంచి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకురాలు, ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్‌లో నియోజక వర్గ జనరల్ సెక్రటరీ రషీద్, డివిజన్ అధ్యక్షులు పప్పి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ మహిళలను కలిశారు. ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం, రామగుండం నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అనేక పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఈసారి జరుగనున్న ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి ఒక్కసారి అవకాశం కల్పించి, గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## రానున్న ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష

**కాల్వ శ్రీరాంపూర్, ప్రభాత వార్త:** మన ఊరు - మన ఉష కార్యక్రమంలో భాగంగా 12వ రోజున కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.... మన ఊరు మన ఉష కార్యాక్రమంలో పెగడపల్లిలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానించుకుని మొదటగా వారి ఆశీర్వాదాలు తీసుకుని గ్రామంలోని గడపగడప కు ఏనుగు గుర్తును తీసుకెళ్తూ గ్రామ ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు తెలుసుకుంటూ ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వలన బహుజనులకు ఒరిగిందేమి లేదని, బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ రానున్న బహుజన రాజ్యంలో అందించే పథకాల గురించి కరపత్రం ద్వారా తెలియజేస్తూ వచ్చేఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అదే విధంగా యాత్రను విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, నియోజకవర్గ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవి కుమార్, జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, మండల కార్యదర్శి కిరణ్, కాల్వ శ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరి కుంట శారద, బివిఎఫ్ టీం మండల కమిటి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జూలై 6 నుంచి సమ్మె బాటలో పంచాయతీ ఉద్యోగ, కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తమ 17 డిమాండ్ల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు జూలై 6 నుంచి నిరవధిక సమ్మెబాట పట్టనున్నారని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జెఏసి నాయకులు కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. శనివారం సిఐటియు, ఏఐటియుసి, టిజికెబియు, ఐఎఫ్టియు నాయకులతో కలిసి కలెక్టర్ ఆఫీసులో సమ్మెపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని మరో 16 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌ను అందజేశామన్నారు. పరిష్కారానికి ఈనె 21 తేది ప్రభుత్వానికి చివరితేది అయినా ప్రభుత్వం స్పదించడం లేదని విధిలేని పరిస్థితిలో ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి పోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, ముడుగం రాజలింగు, ఏఐటియూసి సెక్రెటరీ అధ్యక్షులు ఎండి ముక్రం, సుతారి రాములు, కె.శ్రీనివాస్, రాంబాబు, సిఐటియు నాయకులు పులి మల్లేష్, చంద్రశేఖర్, జంగిలి ఎల్లయ్య, మామిడిపెల్లి గంగన్న, పోచయ్య, రాజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, జోగవ్వ, రాధ, నర్సుబాయ్ కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిఎంకు అద్దె వాహనాల యాజమానుల సమ్మె నోటీసు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌కు సింగరేణి భూనిర్వాసితుల అద్దె వాహనాల యాజమానులు, రిటైర్డు కార్మికుల పిల్లల సంఘం ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో శనివారం సమ్మె నోటీసు అందజేశారు. సిఎంపిఎఫ్‌నను పూర్తిగా రద్దు చేయాలని, రేట్ వేరియేషన్ విధానాన్ని పొందు పరచాలని, హైర్ వెహికిల్స్ యూనిట్ రేట్ నుంచి 2017 నుంచి పెంచడం లేదని, యూనిట్ రేట్‌ను పెంచాలని, ప్రస్తుతం నడుస్తున్న మూడు సంవత్సరా లకాలపరిమితి వాహనాలకు ఆరు సంవత్సరాల కాలపరిమితి పెంచాలని, ఇప్పటి నుంచి ఇచ్చే వెహికిల్స్‌కు కూడా కాలపరిమితి ఆరు సంవత్సరాలు చేయాలని, ఎక్స్‌ట్రా కిలోమీటర్ల రేట్‌ను రూ.20కి పెంచాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెనోటీసు ఇచ్చారు. డిమాండ్లను జులై 5లోగా పరిష్కరించని పక్షంలో పజులై 6 నుంచి అన్ని ఏరియాల ఓటనర్లు సమ్మెలోకి వెళ్తామని ఈ సమ్మె నోటీసు ద్వారా తెలిపారు. సమ్మె నోటీసు అందించిన వారిలో సుందిళ్ల నాగరాజు, జి.లింగయ్య, సత్తయ్య, సురేష్ తదితరులున్నారు.

వార్త కథనానికి స్పందన

## తారో రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్లు తిరిగితే చర్యలు

**రుద్రంగి, ప్రభాతవార్త :** తారు రోడ్డుపై కేజీవీల్ తిరిగితే చర్యలు తీసుకుంటామని రుద్రంగి ఎస్ఐ ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నెల 23వ తేదీన వార్తా కరీంనగర్ ఎడిషనల్‌లో అధికారుల నిఘా వైఫల్యం... కేజీవీల్ ట్రాక్టర్లతో దెబ్బతిన్న తారు రోడ్డు అనే వార్త ప్రచురణ కాగా శనివారం రుద్రంగి పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్ యజమానులతో ఎస్ఐ ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాక్టర్ వాహనాలకు సరైన నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండాలన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కేజీవీల్ ట్రాక్టర్లను రోడ్లపై తిప్పుతూ రోడ్లను ధ్వంసం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన ఉన్న బావులకు ఫినిషింగ్ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.



# మంత్రి గంగుల, ఎంపి సంజయ్ మధ్య చీకటి ఒప్పందాలు





- కాంగ్రెస్ నాయకుడు రోహిత్ హౌజ్ అరెస్ట్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ నాయకుడు, ఎమ్మెస్సార్ మనుమడు మేనేని రోహిత్‌రావు ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చీకటి ఒప్పందాలపై తడిబట్టలతో మహాశక్తి దేవాలయంలో ప్రమాణం చేస్తానని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మహాశక్తి దేవాలయానికి బయలుదేరుతున్నారన్న సమాచారంతో పోలీసులు రోహిత్‌రావు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో రోహిత్ రావ్ ఇంటి వద్ద హై



డ్రామా నెలకొంది. కాంగ్రెస్ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఇంట్లోనే అమ్మవారిపై చీకటి ఒప్పందాలపై ప్రమాణం చేశాడు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, బీజేపీ స్టేట్ చీఫ్ సంజయ్ కుమార్‌ల మధ్య చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. గంగుల సహకారంతో బండి సంజయ్ వందల కోట్ల సంపాదించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విలాసవంతమైన విల్లాలు, లగ్జరీ కార్లు, కొడుక్కు ఖరీదైన బైకులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన బండి వేల కోట్లు ఎలా సంపాదించారని మండిపడ్డారు. ఇవన్నీ చూసి బీజేపీ కార్యకర్తలే బండిని ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ని నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు రహస్య ఒప్పందంతోనే పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. నేను చేసిర ఆరోపణలు నిజం కావని బండి సంజయ్ తడిగుడ్డలతో మహాశక్తి దేవాలయంలో ప్రమాణం చేస్తాడా అని ప్రశ్నించారు. ఒకరి మీద ఒకరు కనీస విమర్శలు చేసుకోవడం లేదంటే వారిద్దరి మధ్య ఉన్న సఖ్యత ఏంటో కరీంనగర్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య యుతంగా చేసే నిరసనను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. అధికార పార్టీకి పోలీసులు వంత పాడడం సరికాదన్నారు. అనంతరం రోహిత్‌రావును పోలీసులు అరెస్ట్ చేసి పీటీసీకి తరలించారు.

# అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రతిష్టాత్మక బిట్ శాట్-2023 అత్యుత్తమ మార్కులు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైని టాప్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు బిట్ పాట్‌లో అత్యుత్తమ మార్కులను సాధించినందుకు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. అల్ఫోర్స్‌లోని విద్యార్థులకు కావలసిన సదుపాయాలను అందజేస్తున్నదని, ఉత్తమమైన భోదనను ఇస్తుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేసి చరిత్ర సృష్టించాలని వారు సూచించారు. ఇటీవల కాలంలో నిర్వహించబడిన బిట్‌సాట్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. బిట్‌సాట్‌లో కళాశాలలకు చెందిన ఎల్.సాయితేజ 243, డి.శ్రీపదవ్ 242, ఆర్.మహాసిత 237, ఆర్.అభిఘ్నరెడ్డి 233, కె.సాయి సహస్ర 230, నిషాంత్ పార్వాల్ 228, టి.అనుదీప్ 225, కుష్ లాహోటి 219 మార్కులు తదితరు చాలా ప్రశంసనీయమైన మార్కులు సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ పలు జాతీయ స్థాయి పరీక్షలకు విజయపరంపరము చాలా గొప్పగా కొనసాగిస్తున్నందకు వారి తల్లిదండ్రులకు, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్‌లో మరిన్ని సంచలనాత్మక ఫలితాలను నమోదు చేసి ఆదర్శనీయంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తలిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పనికిరాని గృహలక్ష్మి పథకం

- దొంగ దొంగ అంటే భుజాలు దులుపుకుంటున్న బండి సంజయ్
- సెక్యూరిటీ డిపాజిట్ పేరు మీద వినియోగదారులపై భారం వేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రభుత్వ ఉద్యోగులచే బలవంతంగా దశాబ్ది ఉత్సవాలు జరిపింద్రు
- గంగుల కమలాకర్ పాలన, పైన పటారం, లోన లొటారం
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ప్రజలను మోసం చేయడానికి గృహలక్ష్మి పథకం తీసుకువచ్చిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ కట్టియ్యక పోగా మళ్లీ 2018లో మరొక సారి మోసం చేసి తరువాత రూ.5లక్షలు ఇస్తామని చెప్పి ఆ హామీ కూడా నెరవేర్చకుండా ఇప్పుడు మళ్లీ ఎన్నికలు దగ్గరికొస్తున్నాయని గృహలక్ష్మి పథకం పేరుతో మళ్లీ మోసానికి తెరలేపారని నరేందర్‌రెడ్డి అన్నారు. స్థలం ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని అది కూడు మూడు విడతలు ఇస్తామని నిబంధనలు పెట్టారని, నగరంలో స్థలం ఉన్న వారు ఎందరుంటారని స్థలం కొనుక్కోవాలి అంటే లక్షలు వెచ్చించే స్తోమత ఎందరికి ఉంటుందని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇది నిరుపేదలకు పనికొచ్చే పథకం కాదన్నారు. కేటీఆర్ కేంద్ర మంత్రులను కలిస్తే బండి సంజయ్‌కుమార్ రాజకీయ కోణంలో చూడద్దు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కవితను అరెస్టు చేయనప్పుడే ప్రజలు బిఆర్ఎస్, బీజేపీ ఒక్కటనే నిర్ణయానికి వచ్చారని, ఎన్ని సంజాయిషీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీజేపీకీ ఓటు వేస్తే ఓటు మురిగిపోయినట్లే అని ప్రజలు భావిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎనిమిది వేల మంది విద్యుత్ వినియోగదారులకు సెక్యూరిటీ డిపాజిట్ పేరు మీద విద్యుత్



శాఖ నోటీసులు పంపిందని వినియోగదారులపై భారం మోపడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే రద్దు చేసుకోవాలని లేకపోతే ఆందోళనలు చేపడతాం అని నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. దశాబ్ది ఉత్సవాలు అధికారులచే బలవంతంగా జరిపించారని, ఏశాఖ అధికారులు, సిబ్బంది సంతోషంగా లేరని, జీతాలు, పెన్షన్లు ఎప్పుడు పడతాయో అని ఎదురు చూసే పరిస్థితికి ప్రభుత్వాన్ని దిగజార్చిన ఘనత కేసీఆర్‌దే అని నరేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కెటిఆర్ కరీంనగర్ పర్యటనలో అంతర్గత రోడ్లు బాగున్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ నగరం పైన పఠారం, లోన లొటారం అన్న విషయం పాపం కేటీఆర్‌కు తెలువదేమో అని నరేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో శ్రవణ్‌నాయక్, గుండాటి శ్రీనివాస్‌రేఎడ్డి, దన్న రమేష్, ముక్క భాస్కర్, ఊరడి లత, ముల్కాల కవిత, ఎగ్గడి శారద, ఎజ్రా దేవ్, భారీ, మామిడి సత్యనారాయణరెడ్డి, కీర్తి కుమార్, శారత, మెతుకు కాంతయ్య, కుంబాల రాజ్‌కుమార్, ఎండి నదీమ్, హనీఫ్, అజ్మత్, కమల్, యోనా తదితరులు పాల్గొన్నారు.


# రేపు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం

- ఉదయం 8:30 గంటలకు గీతా భవన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ
- ఉదయం 10:00 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో అవగాహన సమావేశం
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ నవీన్ నికోలస్

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, ఆక్రమ రవాణాకు వ్యతిరేకంగా మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జూన్ 26 సోమవారం ఉదయం 8:30 గంటలకు కరీంనగర్ పట్టణంలోని గీతా భవన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు, అనంతరం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# వకీలుపల్లి గనిని సందర్శించిన కార్పొరేట్ సేఫ్టీ జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనినని కార్పొరేట్ సేఫ్టీ జిఎం గురవయ్య శనివారం సందర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ సమావేశ మందిరంలో నిర్వహించి సమీక్ష సమావేశంలో ముందుగా గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, జాగ్రత్తలపై అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. గనిలో నడుస్తున్న సిఎం సెక్షన్, ఎల్‌హెచ్‌డి సెక్షన్స్ పని స్థలాలను మైన్ ప్యాన్ ద్వారా పరిశీలించారు. మైనింగ్ ఇన్‌స్పెక్టర్, ఆర్‌అండ్‌డి ఇచ్చిన సైటింఫిక్ స్టడీ ప్రకారం సిఎం సెక్షన్ నడపాలని ఆయన అధికారులకు సూచించారు. గనిలో ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటించాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో రీజియన్ సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, పిఓ క్రిష్ణా రెడ్డి, ఎఎస్ఓ బి.రవీందర్, కాలరీ మెనేజర్ పి.రవి కిరణ్, ఇంజనీర్ బి.చంద్రశేఖర్, డివై ఎస్ఎస్ఓ అక్బర్ పాషా, ఎస్ఓ రామ్‌కుమార్, కట్ట శ్రీధర్ తదితరులున్నారు.



# గీతమ్‌లో నూతన విద్యావిధానం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా నాలుగేళ్ల డిగ్రీ(హానర్స్) కోర్సులను ప్రారంభిస్తుందని అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.ఉదయ్‌కుమార్ వెల్లడించారు. విద్యార్థులతో అంతర్ విభాగ నైపుణ్యాలను(బహుముఖ ప్రజ్ఞ) పెంపొందించడంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు ఈ నూతన విధానం ఉపకరిస్తుందని శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఈ నాలుగేళ్ల కోర్సులో విద్యార్థులకు క్లిష్టమైన సమస్య-పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, భావ ప్రకటనా నైపుణ్యాలతో పాటుగా కళలు, మానవీయ శాస్త్రాలు, మేనేజ్మెంట్, సైన్స్‌లలోని అంతర్ విభాగ పాఠ్యాంశాలను మేజర్, మైనర్లగా అభ్యసించవచ్చని తెలియజేశారు. మన దేశంలో 19 కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో సహా 105 వర్సిటీలు ఈ నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సును 2023-24 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాయని, అందులో గీతమ్ కూడా ఒకటని ఆయన అన్నారు. గీతం విశాకపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరంగ్, సైన్స్, మేనేజ్మెంట్, పార్మశీ, ఆర్కిటెక్చర్, బీ-ఆప్టోమెట్రీ, పబ్లిక్ పాలసీ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, లా, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ వంటి వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తోందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆకర్షణీయమైన ఉపకార వేతనాలు ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. గీతం ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నట్టు అడ్మిషన్ డైరెక్టర్ తెలిపారు.



# సంఘం అనేది ఒక సామాజిక బాధ్యత

**ఉద్యోగుల సమస్య పరిష్కారానికి టీఎన్జీవోస్ కృషి**

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్**




**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**

సంఘం అంటే రాజకీయ పదవి కాదని, అదొక సామాజిక బాధ్యతని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ అన్నారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన రాష్ట్ర టీఎన్జీవోస్ కార్యవర్గం సమావేశానికి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజుతో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరుకు కృషి చేసినందుకు ప్రభుత్వానికి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్‌లకు టీఎన్జీవోస్ ములుగు జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు ఇవ్వాలని, పీఆర్సీ కమీషన్ వేసి, ఐర్ ప్రకటించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు సిపిఎస్ ఉద్యోగులకు, ఓపిఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్స్ ఫర్‌లు, ప్రమోషన్‌లు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ కార్యాలయం ఏర్పాటు చేసే విధంగా మీ అడుగు జాడలో కృషి చేస్తామని అన్నారు.

# ఇచ్చిన హామీలపై నిలదీస్తున్న ప్రజలు

**స్థాయి మరిచి వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు**



**ఏటూర్‌నాగారం, జూన్ 24, ప్రభాతవార్త:**

ప్రజలకు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీస్తుంటే స్థాయి మరిచి వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలంయలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని ప్రజలు నిలదీస్తున్న దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న ముదిరాజ్ బిడ్డ జీఎస్ఆర్ య్యూటూబ్ చానల్ కెమెరమెన్‌ను కౌశిక్ రెడ్డి తన స్థాయి మరిచి నిర్భందించి దుర్భాలాషలాడటం బీఆర్ఎస్ పార్టీ పతననానికి నాంది అన్నారు. ఖమ్మం జిల్లాలో రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నా చేస్తే రైతులన జైలుకు పంపిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉందని అన్నారు. పల్లె ప్రగతిలో కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును రైతులు రుణమాఫీ హామీ ఏమైందని ప్రశ్నిస్తే రైతులను జైలుకు పంపుతానని అనడం ఎంత వరకు సమంజసమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, వావిలాల నర్సింహారావు, చెన్నూరి బాలరాజు, ఉప సర్పంచ్ కర్ల అరుణ, వావిలాల చిన్న యల్లయ్య, క ట్కూరి రాధిక, కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుల సర్వ అక్షిత్ కుమార్, తాళ్లపల్లి నరేందర్, కాంగ్రెస్ నాయకులు, క కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన మహిళ



**ఏటూర్‌నాగారం, జూన్ 24, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జానపట్ల సుమ తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం సామాజిక వైద్య శాలలో స్వచ్ఛంధంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సుమను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, సుమను ఆదర్శంగా తీసుకొని సకాలంలో రక్తదానం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు హరీశ్, కాళ్ల రామకృష్ణ, బండపల్లి సంతోష్, నాగవత్ కిరణ్, ఎండి అజహార్, ల్యాబ్ ఇంచార్జి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి ఆర్థికసాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 24 ప్రభాతవార్త :**

మండలంలోని తాటికొండ గ్రామంలోని 10వ వార్డులో మహ్మద్ ఇబ్రహీం అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా శనివారం వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఇవే కాకుండా గ్రామంలోఎవరు మృతిచెందినా తక్షణ ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందచేస్తూ వైస్ ఎంపీపీ తన మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సిద్దుల సుదర్శన్, ఘణపురం రాజేందర్, మహ్మద్ అక్బర్, గ్రామ కారోబార్ ఎండి.సలీం, వాటర్ మెన్ రచ్చ శ్రీనివాస్, గ్రామ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పాలంపేట హైస్కూల్‌లో నో బ్యాగ్ డే

**ఫిల్టర్ బెడ్‌ను సందర్శించిన విద్యార్థులు**




**వెంకటాపూర్, జూన్ 24, ప్రభాతవార్త :**

రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నెలలో నాల్గవ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలని సూచించగా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట హైస్కూల్‌లో శనివారం నో బ్యాగ్ డేను నిర్వహించారు. విద్యార్థులకు పరిసరాలలో ఉండే చారిత్రక ప్రదేశాలు, ముఖ్య కార్యాలయాలు, పాఠశాలలో భాగంగా ఉండే క్షేత్ర పర్యటనలు చేసి, అవగాహన కల్పించాలనేది విద్యాశాఖ ఉదే ్దశ్యం కావడంతో సమీపాన ఉన్న మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్‌ను సందర్శించారు. సైట్ ఇంజనీర్ నరేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ పవన్, స్రవంతి, మహేష్ మరియు ఆఫీస్ సిబ్బంది విద్యార్థులకు నీటి శుద్ధి జరిగే విధానాన్ని వివరించారు. అనంతరం నీటిలో ఉండే మినరల్స్ శాతం ఉంటుందనే విషయంపై విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు మిషన్ భగీరథ వాటర్ పిల్టర్ ప్రాసెస్ అయ్యే విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, అనిత, ఏడు కొండలు, కొండ్ల క్రిష్ణమూర్తి, అనిల్ కుమార్, బాలాజీ, బల్గూరి వేణు, రవి, అనిల్, ఖైరున్నీస బేగం పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**ప్రజాసంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్**



**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కారోబార్లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్, డిపీఓ కార్యాలయాల ముందు శనివారం సిబ్బంది ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు సంఘీభావంగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్నారని, వీరిని పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు. ములుగు జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం వెనుక పారిశుద్ధ్య కార్మికుల కృషి ఉందని ఆయన తెలిపారు.

## రైతులను అరెస్టు చేయడం ప్రజాస్వామికం

**కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త**

ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేసూ ్త మండలంలోని నారాయణపురం నుండి హైదరాబాద్ సిసిఎల్ఎ కార్యాలయానికి వెళుతున్న రైతులను కేసముద్రం పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక ్తం చేసారు. నారాయణపురం గ్రామంలో కొందరికి ఇటీవల పట్టాపాసుపుస్తకాలు జారీ చేసారని కాగా రైతుబంధు, రైతుబీమా కొరకు శుక్రవారం ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియను వ్యవసాయశాఖ పోర్టల్ ద్వారా చేపట్టగా పూర్తి స్థాయిలో పట్టా పాస్‌బుక్స్ జారీ కాకపోవడం వల్ల రైతులందరికీ రైతుబంధు, రైతుబీమా అమలు కొరకు ధరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో ఇంకా 75 శాతం మంది రైతులకు పట్టాపుస్తకాలు రాకపోవడంతో ఆ విశయంపై హైదరాబాద్‌లోని సిసిఎల్ఎ కార్యాలయ అధికారులకు విన్నవించుకునేందుకు వెళుతుండగా పోలీసులు అరెస్టు చేసారన్నారు.

# లక్ష రూపాయల పథకంలో గౌడ్‌లను చేర్చకపోతే అమరణ దీక్ష

**- గౌడ సంఘం నేత ఏగోలపు సదయ్య గౌడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిసిలలో కులవృత్తిదారులకు లక్ష రూపాయల పథకంలో గౌడ్‌లను చేర్చకపోతే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని గౌడ సంఘం నేత ఏగోలపు సదయ్య గౌడ్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం నాయకుడు తీగల అశోక్ గౌడ్ నేతృత్వంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున గౌడ కులస్తులు మోకు ముస్తాదులతో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టి, తహశీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. గంట పాటు ధర్నా చేపట్టిన అధికారులు స్పందించడం లేదని కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి ఉన్నతా ధికారులు హామీ ఇచ్చేంత వరకు కదిలేది లేదని బైఠాయించారు. డిప్యూటీ తహశీల్దార్ ఆర్డీఓ దృష్టికి తీసుకుపోగా ఆర్‌డిఓ ఫోన్‌లో గౌడ సంఘం నాయకులకు హామీ ఇవ్వగా ఆందోళన విరమించి, అనంతరం వినతి పత్రాన్న ఇచ్చారు. ఈ సందర్భంగా ఏగోలపు సదయ్య గౌడ్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్, తీగల అశోక్ గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ వస్తే తమ బతుకులు బాగు పడుతాయని తెలంగాణ ఉద్యమంలో గౌడన్నలమంతా పెద్ద ఎత్తున ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించామని, తీరా రాష్ట్రం వచ్చిన ఇన్నేళ్ల వుతున్నా గౌడ్‌ల జీవన ప్రమాణాలు ఏమాత్రం మారకపోగా వివక్షకు గురవుతున్నారని ఆవేదన చెందారు. ఇకనైనా ప్రభుత్వంకళ్లు తెరిచి గౌడ్‌లను బిసిలకు కేటాయించే లక్ష రూపాయల పథకంలో చేర్చాలని, లేదంటే గౌడ సమాజం నుంచి ప్రభుత్వానికి తిరగుబాటు తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు గుండు నరేష్ గౌడ్, గద్దమీది మహేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ధర్మరాజ్, కోడూరి కొమురయ్య గౌడ్, ఆరెల్లి సాయిలు గౌడ్, పాలకుర్తి అంజయ్య, తీగల తిరుపతి గౌడ్, పొన్నం వెంకటేష్ గౌడ్, బొంగాని కనకయ్య గౌడ్ తదితరులున్నారు.

# ఆదివరాహా స్వామిని దర్శించుకున్న శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్

**- ఆదివరహా స్వామికి ప్రత్యేక పూజలు**

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఆదివరహా స్వామి క్షేత్రంను శనివారం రాష్ట్ర శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి దర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివరహా స్వామి క్షేత్రానికి వచ్చిన ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆదివరహా స్వామి క్షేత్రం చుట్టూ ప్రదక్షణాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకు న్నారు. పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి ముడుపులు కట్టారు. స్వామివారి దర్శనం కోసం వచ్చినా పద్మా దేవేందర్ రెడ్డికి మర్యాదపూర్వకంగా ఆదివరహా స్వామి ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలత శాలువా కప్పి ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కులుచెల్లించారు. అలాగేఆదివరాహా స్వామి దర్శనం కోసం వచ్చిన పద్మా దేవేందర్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఆదివరహా స్వామి ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలత, బిఆర్ఎస కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, జూలపల్లిసర్పంచ్ బొల్లపల్లి శంకరగ ౌడ్, ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, ఉప సర్పంచ్‌లు బొజ్జ రాజాసాగర్, జాబు సతీష్, పోలుదాసరి సాయి కుమార్, బిఆర్ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్ గౌడ్, మేడగోని విజయ్, పిడుగు అంజి, కొలిపాక లక్ష్మి, దండె కిషన్, కందుల మధు, మల్యాల భాస్కర్, సాన సురేష్ తదితరులున్నారు.

## మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కన్నాల క్రషర్స్ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి, రవాణా చేస్తున్న వాహనాలను పాలకుర్తి తహశీల్దార్ సునీత సీజ్ చేశారు. శనివారం కన్నాల క్రషర్స్ వెనుక భాగంలో అక్రమంగా మట్టి తరలింపులో వినియోగిస్తున్న సూర ఎల్లయ్యకు చెందిన ప్రొక్లైన్, బసంతనగర్‌కు చెందిన ముత్యం రాము గౌడ్‌కు చెందిన టిప్పర్‌ను తహశీల్దార్ సునీత సీజ్ చేశారు. గత కొద్ది రోజులుగా ముత్యం రాము అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడి చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగింది. తదుపరి చర్యల కోసం వాహనాలను బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ముదిరాజ్ కులస్తులకు భూమిని కేటాయించాలి

**- ఎమ్మెల్యే రమేష్‌బాబుకు వినతిపత్రం**

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులకు 10 ఎకరాల భూమిని కేటాయించాలని స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల బాబు నాయకులు మోతె బాబు, మోతె రాములు, కొండయ్య, లచ్చయ్య తదితరులు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్‌లం పండ్ల తోటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నామని తమకు పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తిరుపతి, అంజయ్య, శంకర్, పెదనద రాములు, పల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సిఎంకు వినతి

**- తక్షణ చర్యలకు ఆదేశాలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం పాలితం రెవెన్యూ శివారు కాసుపల్లి, గోపయ్యపల్లిగ్రామాల రైతులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో భూ యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. స్పందించిన సిఎం కెసిఆర్ రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ భూపాల్ రెడ్డిని ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే ఆయా గ్రామాల రైతులను సెక్రటరీ భూపాల్ రెడ్డికి కల్పించారు. గతంలో తొలగించిన పట్టాలను పునరుద్ధరించి పోయిన భూ యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సెక్రటరీ త్వరలో సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రైతుల పక్షాన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌రఘువీర్‌సింగ్, అడ్వకేట్ రమణారెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రుపాయలు వెంటనే అందించాలని సిపిఎం నాయకులు ముషం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌డివో కార్యాలయం ఎదుట అర్హులైన లబ్దిదారులు, సిపిఎం పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు అర్హులై ఉండి కూడా డబుల్ బెడ్ రూం రాని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మించుకోవాడానికి మూడు లక్షల రుపాయలు అందిస్తామని అధికారులందరు హామి ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న అధికారులు పాలకులు ఇచ్చిన హామిని అమలు చేయకుండా పేద ప్రజల పట్ల నిర్లక్షణ దోరణి కనబుతుందని అన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కొరకు ఎంపిక చేసిన వాళ్లందరికి ఇంటి స్థలం ఇవ్వాలని ఇల్లు నిర్మించుకోడానికి మూడు లక్షలు అందించాలని లేని పక్షంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సూరం పద్మ, జిల్లా కమిటి సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, మోరా అజయ్, లక్ష్మణ్, రాజశేఖర్, సురేష్, తిరుపతి, బాలు, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి సారి ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రంలో అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం డిఈవో రమేష్‌కు సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందించాలని అన్నారు. జిల్లా ఏర్పాటు తర్వాత ఎస్ఎస్‌సి మూల్యంకణ కేంద్రం కోసం 3సంవత్సరాల నుండి ప్రయత్నాలు చేయడం జరిగిందని అన్నారు. దూరం భారం తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోక నిర్వహించి, కౌశిక్ రెడ్డి దిష్టి బోమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డపై దుర్భుషలడాని కౌశిక్ రెడ్డి వెంటనే తోలగించాలని అన్నారు. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ముదిరాజ్ అధ్వర్యంలో అందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి అంతయ్య, రెడ్డబొయిన గోపి, చొక్కల రాము, పర్శు హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్తులపై అహంకారపూరిత వాఖ్యలు సరికావు



నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త
అగ్రకుల అహంకారంతో ముదిరాజ్ కులస్తులపై అహంకారపూరిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వాఖ్యలు సరికావని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండాల మధన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళిలు అన్నారు. ముదిరాజ్ కులం సంబంధిత వ్యక్తిని దూషిస్తూ కులం పేరిట యావత్ కులాన్ని తీవ్ర అనుచిత వాఖ్యాలు చేస్తూ తీవ్రమైన దూషణలు చేసిన నేపథ్యంలో అతడు చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ స్థాయి ముదిరాజులు నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వాఖ్యాలపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని,ఎమ్మెల్సీ నుండి భర్తరఫ్ చేయాలని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేనిచో తీవ్రమైన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ డివిజన్ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గొనెల పద్మ, నియోజకవర్గ నాయకులు డ్యాగాల శ్రీనివాస్, గుంటుక సోమయ్య, నర్సంపేట మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య, దామ సాంబయ్య, పల్లె రమేష్, హంస విజయరామరాజు, తోట సాంబయ్య, మేవ భైరబోయిన ఐలేష్, స్వామి నాదం, ఈర్ల నర్సింహరాములు, పెండ్యాల కృష్ణ, సదానందం, లింగన్న, వెంకటేశ్వర్లు, వేణుచందర్, రవికుమార్, స్వామి, సాంబయ్య, ప్రభాకర్, ప్రశాంత్, కర్నాకర్, మహేందర్, శ్రీనివాస్, రాములు,నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో కుల పెద్దలు ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌కులస్తులను ముదిరాజ్ కులాన్ని కించపరిచేవిధంగా అనుచిత వాఖ్యలు చేసినందుకు నిరసనగా నల్లబెల్లి మండల కేంద్రంలోని శనివారం ముదిరాజ్‌కుల పెద్దలు కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో పాటు ఎమ్మెల్సీ నుండి కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ ప్రభుత్వం బర్తరాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి వెంటనే బేషరతుగా ముదిరాజ్ కులాన్ని క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అడుగు పెట్టనివ్వమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి పట్టణ ముదిరాజ్ అధ్యక్షుడు పాండవుల రాంబాబు, ఉపాధ్యక్షుడు పిట్టల ప్రవీణ్, సభ్యులు గోనెల నరహరి, గుండాల శ్రీశైలం, కుమారస్వామి, జక్కుల కుమార్, మేకల రాజయ్య, పెండ్యాల మహేందర్, శ్రీను, రవి, సూరయ్య, మోహన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా ఉత్తమ్ కుమార్



నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త
మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులుగా కటారి ఉత్తమ్ కుమార్‌ని నియమించడం జరిగింది.దీనికి ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బయ్యరపు అఖిల్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాడాలని పార్టీ బలోపేతానికి క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డికి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం డేటా ఎంట్రీని పూర్తి చేయాలి



ఖానాపురం, జూన్ 24, ప్రభాతవార్త
సంఘాలు తమ కార్యకలాపాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని డిఆర్‌డీఏ అడిషనల్ డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎస్ఈఆర్‌పి, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో వీవోఏలకు రివ్యూ నిర్వహించారు. సంఘాల సుస్థిరతలో ప్రతీ ఎస్‌హెచ్‌జీ యొక్క నెలవారీ సమావేశాలను అప్లోడ్ చేయాలని, వారి లావాదేవీలకు ఎంట్రీ చేయడం, బ్యాంకు లింకేజీ, నాన్ ఫార్మ్ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో అన్ని వీవోలకు ఈ నెల వరకు చేయాల్సిన ప్రగతిని వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఐబీ దయాకర్, డీపీఎం బ్యాంక్ లింకేజీ అనిత, డీపీఎం ఎన్‌వోఎన్ ఫార్మ్ భవాని, ఏపీఎం బ్యాంకు లింకేజీ ప్రేమ్‌కుమార్, ఏపీఎం కందిక సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత, కోశాధికారి జ్యోతి, సీసీలు అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

## సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణమే లక్ష్యం



నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త
ప్రతి గ్రామంలో సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ముందుకు సాగాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామంలో భాగంగా సామూహిక ఇంకుడుగుంతల స్థలాన్ని పరిశీలించడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామంలో ఈ పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు వీటి వేగవంతం కోసం పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గండె శ్రీనివాస్‌గుప్తా, మల్లాడి సాంబరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, సిఏ నాగరాజు, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తాం



నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త
మండల కేంద్రం నుండి శనిగరం క్రాస్ రోడ్డు వరకు వెళ్లే ప్రధాన రహదారి మూల మలుపు వద్ద తరుచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణమే రక్షణ చర్యలు చేపడుతామని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రమాదాలు జరిగేచోటును ఆయన పరిశీలించారు. స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌కు ఈ ప్రమాదాల నివారణపై సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆర్అండ్‌బి ఏఇకి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఆ శాఖ సహకారంతో రక్షణ చర్యలు చేయడం, రేడియం, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వెంటనే చేసేందుకు సమాచారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాల అమ్మకాలను,అధిక ఫీజులను అరికట్టాలి




నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త
నర్సంపేటలోని ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న దోపిడీలను దృశ్య స్థానిక ఎంఈవోకి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలను సంస్థలలోని అమ్మకాలు చేయడం ద్వారా ప్రైవేట్ యాజమాన్యాలు నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే పేద విద్యార్థులు పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయడం జరుగుతుంది.అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి గల్లీకి ఒకటి చొప్పున ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకు రావడం ద్వారా వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి పేద విద్యార్థుల దగ్గర దోపిడీ చేయడం జరుగుతుందని అన్నారు.దీని ద్వారా విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అనేక విధాలుగా ఆర్థిక సంక్షోభానికి గురై కట్టలేని పరిస్థితుల్లో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు అన్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక ఎంఈవోకి వినతి పత్రం అందజేసి స్పష్టంగా వివరించడం జరిగింది.ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలల పైన అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని వెంటనే మూసివేయాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పార్థసారథి, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోగిలిచెర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణంలోని ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ అనుమతి లేకుండా పాఠశాల రన్ చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా స్కూళ్ల పేర్ల ముందు టెక్నో ఐఐటీ మెడికల్ ఫౌండేషన్ పేర్ల మీద ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఎలాంటి వసతులు లేకున్నా కూడా మా యొక్క పాఠశాలలో డిజిటల్ ఐఐటీ మెడికల్ ఫౌండేషన్ సివిల్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పెడుతున్నారు.ఇలా వ్యవహరిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అనాన్నరు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో రైట్‌టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 25 శాతం రాయితీ ఇవ్వాలని అది ఇక్కడ ఇవ్వడం లేది అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ విక్రయించకూడదుకానీ ప్రైవేట్ పాఠశాలలో భగీరథంగానే పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్లు విక్రయిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సుకుమార్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టుపై కూర్చున్న వ్యక్తులపై దూసుకెళ్లిన కారు

**ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే ఇల్లంతకుంట మండలం నుండి సిరిసిల్ల వైపు వస్తున్న కారు... బస్వాపూర్ గ్రామం రాగానే కల్వర్టుపై కూర్చుని మాట్లాడుకుంటున్న గొడిసెల దేవయ్య(45), గొడిసెల పర్శరాములు(30)లపైకి దూసుకెళ్లడంతో దేవయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు పర్శరాములుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు దేవయ్యకు భార్య కళావతి, ఒక్కగానొక్క కూతురు నేహలత(13) ఉన్నారు. దేవయ్య డెడ్‌బాడీని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పొలాస లలితమాత ఆలయంలో నేడు చండి హావనం

**సుహాసినులచే లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం**

**ఆలయ ఫౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప వెల్లడి**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమాత ఆలయంలో నేడు చండిహవన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయ ట్రస్టీ ఫౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య శనివారం ప్రకటనలో తెలిపారు.దేవాలయ వైదిక సలహాదారు,జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక మంగళాశాసనాలతో 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ప్రతిష్ట కార్యక్రమం జరుపుకొని 108 రోజులకు చేరిన సందర్భంగా ఆదివారం చండీ హవన కార్యక్రమం జరుగుతుందని ఆమె వివరించారు.నేడు ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ,పుణ్యాహావాచనం, రక్షాబంధనం, సర్వతోభద్రమండల రచన, మహాకలశ స్థాపన,అగ్ని ప్రతిష్ట,చండీ హవనం, బలిహరణం, కుమారి పూజ,సువాసిని పూజ, పూర్ణాహుతి,కలశ ఉద్వాసన మహదాశీర్వచనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలుంటాయని ఆమె తెలిపారు.అలాగే ఉదయం 9.30 గంటలకు మాతలచే సామూహిక శ్రీ లలితా సహస్రనామ నామ స్తోత్ర పారాయణం నిర్వహించబడుతుందన్నారు.వైదిక కార్యక్రమం బ్రహ్మశ్రీ తిగుళ్ల విశుశర్మ నిర్వహణలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని స్వరూప కోరారు.కార్యక్రమానంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని స్వరూప తెలిపారు.

# బిసి లకు లక్ష రూపాయల పథకంలో గౌడ్ లను చేర్చాలి

**- తహశీల్దార్ కార్యాలయంను ముట్టడించిన గౌడ సంఘాల నాయకులు**




**ఎలిగేడు, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం బిసి కులవృత్తుల వారి కోసం ప్రవేశపెట్టిన పథకంలో గౌడ్ లను చేర్చాలని శనివారం జూలపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని గౌడ సంఘం నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కులవృత్తి పైనే ఆధారపడి జీవిస్తున్న గౌడ కులస్థులను ఈ పథకంలో చేర్చకపోవడం అన్యాయం అన్నారు. గౌడ సంఘాల ఆధ్వర్యంలో మోకులు ధరించి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని పట్టుపట్టడంతో ఇంచార్జీ తహశీల్దార్ పెద్దపల్లి ఆర్‌డివో కు సమాచారం ఇవ్వగా ఆర్‌డివో గౌడ సంఘం నాయకులతో మాట్లాడి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేత సదయ్య గౌడ్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ గౌడ్, గుండు నరేష్ గౌడ్, మహేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ధర్మరాజు, కొమురయ్య గౌడ్, సాయి గౌడ్, అంజయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, బొంగోని కనకయ్య గౌడ్, తిరుపతి గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల



**ఎలిగేడు, ప్రభాత వార్త:** జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన తోటపల్లి సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కోరగా వెంటనే స్పందించి స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆపదలో ఉన్న ఎందరికో ఆర్థిక సాయం అందిస్తున్న బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నారగోని శంకరయ్య, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతాల కాంతయ్య, దీకొండ రవి, చిప్ప శ్రీకాంత్, కనకయ్య, అంజయ్య గౌడ్, అనిల్, సంపత్, సతీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ బారీకేడ్ల నిర్మాణాన్ని అడ్డుకున్న వ్యాపారులు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం చౌరస్తా వరకు నిర్మిస్తున్న ఫుట్‌పాత్ బారీకేడ్ల నిర్మాణం వల్ల తమకు ఇబ్బంది అవుతుందని, బారీకేడ్లు నిర్మించవద్దని ఆ ప్రాంత ప్రజలు, వ్యాపారులు అడ్డుకున్నారు. వేములవాడ పట్టణ సుందరీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నారు. అందులో భాగంగా కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఇటీవల ఏర్పాటు చేశారు. పాదచారుల భద్రతలో భాగంగా ఇరువైపులా బారీకేడ్లను ఏర్పాటు చేసేందుకు శనివారం మున్సిపల్ సిబ్బంది మార్కింగ్ చేస్తుండగా అక్కడే ఉన్న ఇండ్ల యజమానులు, వ్యాపారులు పనులను అడ్డుకున్నారు. బారీకేడ్లు వేస్తే తమ వ్యాపారాలకు ఇబ్బంది అవుతుందని బారీకేడ్లు లేకుండా ఫుట్‌పాత్ నిర్మించాలని అధికారులను కోరారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తమ సమస్యలను పట్టించుకొని చర్యలు తీసుకోవాలన్నారు.

## వాసుదేవ హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని వాసుదేవ హాస్పిటల్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి మరియు డాక్టర్ రెడ్డీస్ ఫార్మా కంపెనీ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హెచ్‌బిఏసి, లిపిడ్ ప్రొఫైల్, ఫాస్టింగ్, పోస్ట్ లంచ్, పరీక్షలు నిర్వహించారు. అలాగే రోగులకు అల్పాహారం అందజేశారు. సుమారుగా 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు నూగూరి వంశీకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు డాక్టర్ రెడ్డీస్ కంపెనీ నుండి భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామన్నారు.

## బిసి ఉద్యమ సూర్యుడి జన్మదిన వేడుకలు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** బిసి ఉద్యమ సూర్యుడు బీసీల హక్కుల సాధన కోసం గత ఆరు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి కొక్కుల ప్రసాద్, బీఎస్పీ జిల్లా నాయకులు బదుగు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు కొక్కుల దేవయ్య, వేముల శ్రీనివాస్, అల్లె నరేష్, నాగుల నరేందర్, ఇందూరు మహేందర్, వేముల నగేష్ పాల్గొన్నారు.

# విద్యా మహోత్సవ నేపథ్యంలో అపూర్వ ఫోటోల చిత్రీకరణ

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో 121వ వసంతాల మంథని విద్యా మహోత్సవంతో పాటు అపూర్వ విశేష సంచిక అవిష్కరణ లో భాగంగా పూర్వ విద్యార్థులతో నిర్వహించే ఫోటో చిత్రీకరణలో పాల్గొని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత అద్యక్షుడు కొండే ల మారుతి అన్నారు. శనివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో అపూర్వ సంచికలో ఫోటో చి త్రీకరణ అంశంపైన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న అక్టోబర్ రెండవ వారంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల జాబితాను తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంథని ప్రాంతంలో చదువుకుని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో ఈ వారం రోజుల పాటు ఫోటోలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనికోసం ఆయా రంగాల్లో డాక్టరేట్లు సాధించిన వారు, గోల్డ్‌మెడలిస్టులు, సైంటిస్టులు, సాహిత్యం, క్రీడారంగాల్లోఉన్నవారిని ఆహ్వానించటం జరుగుతుందన్నారు. ఆదివారం 121 వసంతాల చరిత్ర ఉన్న మంథని



హైస్కూల్ వద్దకు పూర్వవిద్యార్థులు చేరుకుని ఫోటో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాటి బుచ్చన్నగౌడ్, మాడిశెట్టి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది ఏళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో పురోగతి

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం వెనుదిరిగి మళ్లి చూడకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో తెలంగాణ అన్ని రంగాల్లో పురోగతి చెందిందని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. దశిబ్ది ఉత్సవాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘ భవనంలో మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా తొమ్మిది ఏళ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలలో నాయకులు, వివిధ శాఖుల అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విభజన 2014కు పూర్వం, విభజన తర్వాత రాష్ట్రంలో అద్భుతం జరిగి ఎంతో అభివృద్ధి జరిగిందని అందుకు తానే సాక్ష్యమన్నారు. విభజ అనంతరం సాహకార సంఘాలలో ఎన్నొ మార్పులు జరిగినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాలలో నాడు 6వేల లావాదేవీలు జరిగితే నేడు 6 వేల కొట్ల లావాదేవీలకు చేకూరిందన్నారు. ఆరు వేల కోట్లున్న బ్యాంక్ లావాదేవీలు నేడు40 వేల కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రొత్సాహం,



వారి మార్గదర్శకంలో రాష్ట్ర వ్యాప్తంగా సహకార వ్యవస్థ ఎంతో అభివృద్ది చెందిందని పేర్కొన్నారు. గతంలో ఎగువ మానేరు ప్రాజెక్టు కింద నీటిని విడుదల చేయాలంటే తైబంధి విధించేవారని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. నీటి వనరులు సరిపడవుండి రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటుంన్నారన్నారు. కనివిని ఎరుగని విధంగా అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పరిచిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు వెంకటియాదవ్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు హైమద్, వైస్ ఎంపీపీ దోసల లత, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు రెడ్డిమల్ల రాజనర్సు, శివయ్య, వహీద్, ఎగదండి స్వామి, బాల్‌కిషన్‌రావు, కొత్తపల్లి శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరిట శతాది దోపిడి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్రంలో శతాది దోపిడి జరుగుతుందని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎగువ మానేరుకు నీరందించే తొమ్మిదవ ప్యాకేజీ పనులు పూర్తిచేయడంలో మంత్రి కెటిఆర్ విఫలమయ్యారని దుయ్యబట్టారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి, జిల్టా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌లతో కలిసి శనివారం గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్కపేట రిజర్వాయర్ ఎప్పుడో పూర్తయి, గత రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పిలుపు మేరకు ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలని నిరసన తెలిపితే కరోనా సమయంలో మాపై కేసులు పెట్టారు తప్ప ఇప్పటివరకు పూర్తిచేయలేదన్నారు. ఏలాగైతేనేమి మల్లన్నసాగర్, కూడెల్లి వాగు నుండి రైతులకు నీళ్లు ఇస్తాలేమాని మంత్రి ముర్ఖత్వంగా మాట్లాడుతారు కావచ్చు, మల్కపేట రిజర్వాయర్ నుండి కాలువ కొద్దిగా తవ్వి పనులు చేయడంలేదని పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ప్రభుత్వంపై ఎన్ని సార్లు ఒత్తిడి తెచ్చిన దున్నపోతు మీద వాన పడ్డట్లు వుంది కాని పనులు పూర్తికాలేదని మండిపడ్డారు. 9వ ప్యాకేజీ పనులు కాదేట్ల 11, 12, 13 ప్యాకేజీలో ఉన్న కోండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక్ రిజర్వాయర్లు ఏలా పూర్తవుతాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రాంత ప్రజలు అమాయకులని కెటిఆర్ మాయమాటలు చెపుతూ నాకంటే ఎవ్వరు గొప్పగా అభివృద్ధి చేయలేదని చెపుతున్నారు కాని, నియోజకవర్గంలో ఇంతకన్న పెద్ద అధికారం ఏనాడు రాలేదన్నారు. వచ్చిన తర్వాత కూడా ఏభై సంవత్సరాలలో అప్పర్ మానేరు ప్రాజెక్టుకు ఏమి జరిగిందో సూటిగా సమాధానం చెప్పాలని కెటిఆర్‌ను డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నియమాకాలు, ఉద్యోగాలు దోపిడికి గురవుతున్నామని తెలంగాణ ఉధ్యమం చేసి తెలంగాణ సాధించుకుని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న మంత్రి కెటిఆర్ ఇప్పటీకైన కళ్లు తెరచి అప్పర్‌మానేరు పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నాడు దసరా లోపు పనులు పూర్తి



చేస్తానన్న మాట ఇచ్చావు, ఇప్పుడు వచ్చే దసరా లోపయిన పనులు పూర్తిచేసి ఇచ్చిన మాటను కెటిఆర్ నిలబెట్టుకుని మానేరులో నీటిని నింపాలని కోరారు. కెకె మహేందంర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభీష్టంమేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, రానున్న ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా గాంధీకి రుణపడివుండాలన్నారు. హామీలు ఇచ్చి గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమయిందని ఆరోపించారు. దశాబ్ది ఉత్సవాల పేరిట చెరువుల పండుగ చేసుకుంటున్నారు ఎగువ మానేరులో ఎందుకు పండుగ జరుపలేదని ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్రంలో శతాబ్ది దోపిడి జరుగుతుందని ఎద్దేవచేశారు. ప్యాకేజీల పేరిట రాష్ట్రంలో అన్ని లీకేజీలేనన్నారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామగ్రామాన బెల్టుషాపుల పేరిట మధ్యం ఏరులైపారుతుందన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తొమ్మిది ఏళ్ల ప్రభుత్వ పాలనను తుర్పారపట్టారు. తొమ్మిదవ ప్యాకేజీ కింద నీళ్లు అందించనిది దశాబ్ది ఉత్సవాలు ఎందుకని ప్రశ్నించారు. రైతులకు అన్ని విధాలు చేసింది చేసేది కూడూ ఒక కాంగ్రెస్ పార్టీయేనన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, ఉమేష్‌రావు. సంగీతం శ్రీనివాస్, దోమ్మాట నర్సయ్య, మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్, ఎంపీటీసీ పర్శరాములు, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతం సురేష్, లచ్చయ్య, తహేర్, జంగం రాజు, ఓరుగంటి నర్సింహులు, మేడ భాస్కర్, శ్రీనివాస్, రాజు, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన నాయకులు గజ్జెల రాజు, గౌస్, లక్ష్మారెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలోని ఇరువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం గ్రామ సర్పంచ్ సుతారి బాల్‌రాజు పంపిణీ చేశారు, అదేవిధంగా గత వర్షాకాలంలో భారి వర్షాలకు ఇళ్లు కూలిపోయిన గ్రామానికి చెందిన రెండు ఇళ్ల బాధితులకు నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి రూపాయలు 32వందల చెక్కును ఆయా వారికి అందచేశారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవారెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వాగేశ్వరీ లో అలరించిన ఫేర్వేల్ పార్టీ వేడుకలు...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇ ంజనీరింగ్ ఈఈఈ తృతీయ సంవత్సరం చధువుతున్న విద్యార్థులు చీరియో 2కె23 పేరుతో నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుతం ఉన్న విద్యావిదానంలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే విద్యార్థులు వివిద రంగాల్లో స్దిరపడగలరని, ఈ దిశగా విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని, యువత నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జి. శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ ప్రకాష్ రెడ్డి , వినోద్ ప్రిన్సిపాల్ సి. హెచ్ శ్రీనివాస్, ఎన్ చంద్రమౌళి అధ్యాపకులు తదితరులు పాల్గోన్నారు.

# మన్నేంపల్లిలో పోచమ్మ బోనాల పండుగ...

తిమ్మాపూర్:,ప్రభాత వార్త:



మండల పరిధిలోని మన్నెంపల్లి గ్రామంలో బొడ్రాయి పొచమ్మ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచ్ మేడి అంజయ్య ఆద్వర్యంలో గ్రామస్తులు అందరూ పోచమ్మ బోనాలు పండుగా ఘనంగా నిర్వహించారు. డప్పుల చప్పులతో, శివ సత్తుల పూనకాలతో మహిళలు అందరూ బోనాలు ఎత్తుకొని బొడ్రాయి వద్దకు చేరుకొని బెల్లం అన్నంతో నైవేద్యం పెట్టి పిల్ల పాపలతో అందరిని చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ మేడి అంజయ్య యంపీపీ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, మండల బిఆర్ ఎస్ పార్టీ అద్యక్షులు రావుల రమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధీ హామీ పనుల్లో పాల్గొనే వారికి కూలి రేట్లు పెంచాలి

**మల్యాల, ప్రభాత వార్త:**

ఉపాధీ కూలీలు మండుటెండల్లో పనిచేసినప్పటికి శ్రమకు తగ్గ దినసరి కూలీ పడడం లేదని చొప్పదండి నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జీ మంద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధీ హామీ పనులను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొలతల వళ్ళనే ఉపాధీ కూలీ పనులకు హాజరైన వారికి దినసరి కూలీ పడడం లేదని అన్నారు. రోజు రోజుకు కూలీల సంఖ్యల తగ్గిపోతుందని, దీనికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కూలీలకు వేసవి కాలం చార్జీలు, ట్రావెలింగ్ చార్జీలు ఇవ్వడం లేదని పని ప్రదేశంలో నీటి సౌకర్యం, మెడికల్ కిట్టు, అందుబాటులో లేవని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెట్లను, గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని అదే విధంగా పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలు అంత కలిసి పెద్ద ఎత్తున ఆందోళన



పోరాటం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మండల అధ్యక్షులు మునుగురి నివాస్, మండల కోశాధికారి మ్యాక రపేష్, విగ్నేష్, నక్క అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంతో కొనసాగుతున్న బిజెపి ఇంటింటి కార్యక్రమం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధీలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా నరేంద్ర మోదీ 9 సంవత్సరాల సుపరిపాలన గురించి బిజెపి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం శక్తి కేంద్రాల ఇంచార్జీలు ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు. శనివారం జమ్మికుంట శక్తి కేంద్ర ఇంచార్జీ అప్పం మధు యాదవ్ ఆధ్వర్యంలో పలు బూతుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూత్ నెంబర్ 176, 177, 179 బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఈ తొమ్మిది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో బిజెపి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ అధ్యక్షుల కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, బూత్ సభ్యులు



చందా సంతోష్, నాగరాజు, హరిబాబు, రామకృష్ణ, కూన రవి, తిరుపతి, భూమన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సిలింగ్

**జగిత్యాల,ప్రభాతవార్త :**

వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కోడళ్లకు,కూతుళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు కౌన్సిలింగ్ ఇచ్చి ఆ తల్లిదండ్రులను ఆదరించేలా ఒప్పించారు.శనివారం జిల్లాలోని జగిత్యాల మున్సిపలత్ పరిధిలో,పెగడపల్లి,ధర్మపురి మండల గ్రామాల్లో ప్రపంచ వయోధికుల వేధింపుల వారోత్సవాల సందర్భంగా తమ అసోసియేషన్‌కు ఫిర్యాదు చేసిన మేరకు నిరాధరణకు,వేధింపులకు గురిచేస్తున్న కొడుకులు,కోడళ్లకు,కూతుళ్లకు వారి ఇండ్ల వద్దకే వెళ్లి కౌన్సిలింగ్ చేయడంతో వారు ఒప్పుకొని ఆదరిస్తామని సమ్మతి పత్రాలు రాసిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ తల్లిదండ్రులు,వయోధికుల సంరక్షణ చట్టం మేరకు నిరాధరణకు గురవుతున్న వయోధికులయిన తల్లిదండ్రులు రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.పోషించని,వేధిస్తున్న ఆ కొడుకులు,కూతుళ్లు,కోడళ్లకు 3 మాసాలు జైలు శిక్ష విధించే వీలుందన్నారు.చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాల ఆస్తుల రక్షణకు పోలీసులు తగు రక్షణ కల్పించాలన్నారు.ఈ కౌన్సిలింగ్‌లో జిల్లా సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి,కోశాధికారి వి.ప్రకాష్‌రావు,బాధిత తల్లిదండ్రులు వారి కొడుకులు,కోడళ్లు,కూతుళ్లు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించాలి: డివైఎఫ్ఐ, ఎస్ఎన్ఐ

**ఆలేరు, జూన్ 24, ప్రభాతవార్త:**

గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్‌లు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఎస్ఎస్‌కేవి విద్యాలయంలో జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా బండి రాజుల శంకర్




హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉన్నత చదువులకు వెల్లి తల్లిదండ్రులక మంచి పేరు తేవాలని విద్యా వ్యవస్థలో అనేక రకాలైనటువంటి వ్యవస్థ ఉన్నప్పటికీ వైద్యం అనేది సేవా దు:ఖంతో కోరుకున్నదని సమాజంలో కింది స్థాయి నుండి పైకి వచ్చిన వారు వైద్య వృత్తిలో మంచి గుర్తింపు తీసుకొచ్చే అవకాశం ఉందని అంతేకాకుండా ఈ వృత్తిలో మహిళలు ఎంతో నైపుణ్యం ప్రదర్శించి సేవా దృక్పథం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బువనగిరి గణేష్, డివైఎఫ్ఐ జిల్ల కమిటీ సభ్యులు వడ్డేమాన్ విప్లవ్ డివైఎఫ్ నాయకులు ఎక్కాల్ దేవ్ బాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు జయమ్మ వాణిశ్రీ, అన్నపూర్ణ ప్రసన్న లక్ష్మి సిద్దులు బీమేష్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**వేములపల్లి, జూన్ 24 ప్రభాతవార్త**

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లమల్ల అంజమ్మ, ఎలగబోయిన జానకమ్మలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే కావడంతో వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనశశిధర్ రెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వల్లమల్ల అంజమ్మకు రూ.39వేలు, ఎలగబోయిన జానకమ్మకు రూ.15వేలు మంజూరు కావడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను శనివారం వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి, స్థానిక పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బొమ్మగాని ఎల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వల్లమల్ల ఎల్లయ్య వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి రెమిడాల బిక్షం,సిపిఎం నాయకులు బొమ్మగాని వెంకటయ్య, వడ్డేగాని సైదులు, భారీ వెంకన్న, ఎలగబోయిన లింగయ్య, గెండెల వీరయ్య, ఎలబోయిన నాగయ్య, ఈట చంద్రయ్య, వల్లమల్ల దాసు, ఉయ్యాల వెంకన్న, దాసరి మల్లేష్, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

## హమ్మయ్య..... వెదర్ కాస్త కూల్ అయింది



నిన్న, మొన్నటి వరకు ఉదయం 7 గంటల నుండి భానుడి ప్రతాపంతో అల్లాడిపోయింది. శనివారం వాతావరణంలో ఒకేసారి మార్పులు వచ్చి చల్లబడడంతో మూగజీవాలన్ని ఒక్క చోటికి చేరుకుని ప్రకృతి తో తమ ఆహ్లాదాన్ని పంచుకున్నాయి. చిరుజల్లులు కురిసి వాతావరణం పూర్తిగా చల్లబబడం వల్ల వందలాది పక్షులు చెట్టు చేమకు చేరుకుని ముచ్చటించుకున్న దృశ్యం ఇది.

## మంత్రి కొప్పుల పరామర్శ


**వెల్గటూర్,ప్రభాతవార్త :**



ఇటీవల ఆనారోగ్యానికి గురై హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోధ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెల్గటూర్ మాజీ ఎంపిపి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు సతీమణి పోనుగోటి మంజులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు.ప్రస్తుతం అందుతున్న చికిత్స,ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.ఆయన వెంట పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్‌నేత ఉన్నారు.

## మున్నూరుకాపు సంక్షేమం కోసం కృషి చేస్తా

**ధర్మపురి,ప్రభాతవార్త :**



మున్నూరుకాపు సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యువత ప్రధాన కార్యదర్శి బొంగురాల రాజేష్ అన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యువత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాజేష్‌ను స్థానిక మున్నూరుకాపు సంఘం నాయకులు ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను నియామకం చేసినందుకు వారి నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్నూరుకాపు సంఘం నాయకులు సంగి రాజశేఖర్,బండి మురళి,నర స్వయ్య,గంగన్న,రా ంబాబు,శ్రీనివాస్‌లక్ష్మణ్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నా రు.

# కౌశిక్‌రెడ్డి... ముదిరాజ్‌లకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**- లేకుంటే కబర్దార్.. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పాడి కౌశిక్‌రెడ్డి రెండు రోజుల క్రితం ఒక యూట్యూబ్ ఛానల్ కెమెరామెన్‌ను కిడ్నాప్ చేసి రూములో చితకబాది ముదిరాజ్ కులస్థులను బండ బూతులు తిట్టినట్లు అజయ్ అనే ఫోటోగ్రాఫర్ హుజురాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సర్వత్ర ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, గన్నేరువరం మండలాలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేతల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, దిష్టిబోమ్మల దగ్ధం కార్యక్రమం చేపట్టారు. హుజురాబాద్‌లో ముదిరాజ్ సంఘం నేతలు సంపత్, కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కమలాపూర్‌లో ముదిరాజ్ మహాసభ నాయకులు మౌటం రమేష్, పిల్లి సతీష్, మౌటం సతీష్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇల్లందకుంటలో ప్రభుత్వ విప్, పాడి కౌశిక్‌రెడ్డి దూషించిన మాటలకు నిరసనగా జయకృష్ణమూర్తి, బోయిని నారాయణ ఆధ్వర్యంలో దిష్టిబోమ్మ దగ్ధం చేసి నిరసనలు తెలిపారు. గన్నేరువరంలో ముదిరాజ్ సంఘం నేతలు పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మకు శవయాత్ర నిర్వహించి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోచయ్య ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద దగ్ధం చేసారు. ఈ సందర ్భంగా ముదిరాజ్ సంఘం నేతలు రవీందర్, జయకృష్ణమూర్తి, మౌటం సంపత్‌లు



మాట్లాడుతూ హుజురాబాద్‌లో పాడి కౌశిక్‌రెడ్డి ఆగడాలు రోజురోజుకు మితిమిరిపోతున్నాయని, చివరికి విలేకరులను కూడా కిడ్నాప్ చేసి హతమార్చడానికి ప్రయత్నాలు జరిగుతున్నాయని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దొడ్డి మార్గంలో అక్రమంగా ప్రోటోకాల్ పదవులు కట్టబెట్టి మా ముదిరాజ్ కులస్థులను బండబూతులు తిట్టడానికేనా...? ముదిరాజ్‌లపై జరుగుతున్న దాడులకు, మా కులాన్ని దూషించిన మాటాలకు తక్షణమే పాడి కౌశిక్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని, 33జిల్లాల ముదిరాజ్‌లం హుజురాబాద్ నియోజకవర్గంలో మకాం వేసి కౌశిక్‌రెడ్డి అంతు చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు, కుమార్, శ్రీను, వేణు, అశోక్, శ్రీనివాస్, రమేష్, మొగిలి, బిక్షపతి, తిరుపతి, కొత్త శ్రీనివాస్, లింగయ్య, భద్రయ్యలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- బాలుర పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఏఎమ్ఓ అశోక్ రెడ్డి శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులలో రీడింగ్ ఎబిలిటీ, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో పెంపొందించాలని, భాషలో నైపుణ్యం పెరిగిన మిగిలిన అన్ని విషయాలలో విద్యార్థి మొదటి స్థానంలో ఉంటాడని తెలిపారు. ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ... వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వాటిని పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వీటి పైన తగిన ఫలితాలు నాకు చూపించాలని, విద్యార్థుల సంఖ్య పెంచాలని, వారికి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అకాడామిక్ మానిటరింగ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.... పాఠశాల సమయపాలన, విద్యా విషయక అభివృద్ధి, వివిధ రకాల బాధ్యతల గురించి తెలపడం జరిగింది. పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సునీత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి..

జిల్లా పరిధిలో గడిచిన వారం రోజుల్లో 23 ఫిర్యాదులు రావడం జరిగిందని ఈ యొక్క పిర్యాదులో బాధితులు రూ.9,96,827/- కోల్పోవడం జరిగిందని ఈ యొక్క పిర్యాదులో వెంటనే స్పందించి టోల్ ఫ్రీనెంబర్లు 1930,డయల్ 100 లకు కాల్ చేసిన పిర్యాదులో రూ.81,088/- ఫ్రీజ్ చేయడం జరిగిందని కావున జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విధానం పట్ల అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చు అని జిల్లా ఎస్పీ తెలిపారు.సైబర్ నేరగాళ్ల ఆశ,భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరాలు చేస్తున్నారు.ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని అతని నుండి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేయడం జరుగుతుంది.భయం ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ,పాన్ కార్డు కానీ,ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారు.కావున ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930,డయల్ 100 కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలా వరకు తిరిగి పొందేలా చేయువచ్చు అని తెలిపారు.జిల్లా పరిధిలో గతవారం రోజులలో నమోదు సైబర్ కేసుల వివరాలు యుపిఐ రిలేటెడ్ ఫ్రాడ్స్-12, ఇంటర్నెట్ బ్యాంకింగ్-4,డెబిట్,క్రెడిట్ కార్డ్,సిమ్ స్వాప్ ఫ్రాడ్-3, సైబర్ బుల్లింగ్, స్టాకింగ్,సెక్స్ టింగ్-1,ఈ వాలెట్ రిలేటెడ్-1,ఫ్రాడ్ కాల్, విషింగ్-1, ఫ్రొఫైల్ హ్యాకింగ్,ఐడెంటిటీ తీఫ్-1,టోటల్ 23 వచ్చాయని ఎస్పీ తెలిపారు.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...:** మీకు లాటరి,లోన్ వచ్చిందని ,కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా....? ఆశపడకండి,అనుమానించండి.వెంటనే 1930 కికాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి,చేస్తే వాళ్ల నగ్నంగా ఉండి,మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్,టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాబాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు.ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కికాల్ చెయ్యండి.మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి,మిమ్మల్ని డబ్బులు కట్మమంటున్నారు అంటే వాళ్ల సైబర్ మోసగాళ్ల అని గ్రహించండి.ఇన్స్టాగ్రామ్‌లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా..? మరి ఆ మెసేజ్ మీకు తెలిపిన వ్యక్తే పంపాడా..? మరి ఆ మెసేజ్ మీకు తెలిసిన వ్యక్తే పంపాడా..? తెలుసుకోండి.మోసపోకండి.సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి.కొంచెం ఆగి ఆలోచించండి.అది సైబర్ మోసం కూడా కావచ్చు.మీ ప్రమేయం లేకుండా మీకు ఓటిపి వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి.అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు.

## ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** శ్రీ జగన్నాథ్ రథ యాత్రను జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్నాథుని కృప కటాక్షములు పట్టణ ప్రజల అందరిపై ఉండాలని,ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జగన్నాథుని ప్రార్థించానని తెలిపారు.వీరి వెంట మున్సిపల్ కౌన్సిలర్ అవారి శివకేసరి బాబు,భక్తులు ఉన్నారు.

## జగిత్యాల జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో శనివారం జగిత్యాల బాస్కెట్‌బాల్ జిల్లా జట్లను ఎంపిక చేసామని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు.ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని బాలుర పోటీలు 28 నుండి 30 వరకు,బాలికల పోటీలు 30 నుండి రెండవ తేది వరకు జరుగుతాయని తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వప్రసాద్,నిరంజన్ కుమార్, కృష్ణప్రసాద్, అజయ్‌బాబు, విద్యాసాగర్, వేణు, సతీష్, విజ్ఞాన్, మంగ, సామంత్, శ్రీరామ్, హరీష్, మనోహర్, దర్శిక పాల్గొన్నారు.బాలికల జట్టు శ్రీవిధ్య, కారుణ్య, మాధురి, కావ్య, హాసిని, శరణ్య, సహస్ర, ఉద్గిత, సాహితి, పూజ, కంగనా, నిధి, బాలుర జట్టు చరణ్, శ్రీచరణ్, మంజునాథ్, అఖిల్, శ్రీరామ్, మణికంఠ, ప్రీతం, అభిలాష్, సాకేత్, హేమంత్, మనికృష్ణ, రోహన్ ఎంపికైనారని వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు.

## మానకొండూర్‌లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**- ముదిరాజ్‌లకు భేషరతుగా కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి**

**మానకొండూర్, ప్రభాతరవ్తా :** మానకొండూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ వరంగల్ రహదారిపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం నాయకులు గట్టు శ్రీధర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే బిఆర్ఎస్ పార్టీలో నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అండ చూసుకొని విర్రవీగుతున్న కౌశిక్‌రెడ్డిని రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సంఘం నాయకులు అడ్డుకొని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టడంతో అరగంటపాటు వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పప్పు సమ్మయ్య, ఎంపీటీసీలు రామాంజనేయులు, పిట్టల కవితమధు, ఉపసర్పంచ్ నెల్లి మురళి, మాజీ ఎంపీటీసీ బాలింగి మల్లేశం, ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షుడు బల్ల అంజి, నాయకులు బొయిన వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

